# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 8

ఆదివారం, జూలై 9, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నాపై హత్యాయత్నం చేసిన వారిని క్షమిస్తున్నా

ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ



**చాంద్రాయణగుట్ట:** తనపై దాడి చేసిన వారిని క్షమిస్తున్నాన ని చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. సాలారే మిల్లత్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన ఒవైసీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీని శనివారం -2లో

## సిర్పూర్ నుంచి పోటీ చేస్తా



**కాగజ్‌నగర్‌రూరల్ (కుమురంభీం జిల్లా):** ప్రజల ఆశీర్వాదంతోనే సిర్పూర్ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయ నున్నట్లు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ ప్రకటిం చారు. కుమురంభీం జిల్లా కాగజ నగర్ పట్ట ణంలోని బీఎస్పీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో

2లో

# అత్యంత అవినీతి సర్కార్

## బీఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు దృష్టిపెట్టాయి

## వరంగల్ బహిరంగ సభలో ప్రధాని మోదీ ఫైర్

- తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజలను నిండా మోసం చేశారు
- ఒక్క కుటుంబమే అధికార కేంద్రంగా, తెలంగాణకు యజమానిగా భావిస్తోంది
- మోదీని, కేంద్రాన్ని తిట్టడం.. అవినీతికి పాల్పడటమే వారికి వచ్చిన పని
- బీఆర్ఎస్, ఆప్ ప్రభుత్వాలు, పార్టీలు అవినీతిలోనూ ఒప్పందం కుదుర్చుకున్నాయి
- రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో యువత, రైతులు, ఇతర వర్గాలకు తీరని నష్టం
- కుటుంబ పార్టీల డీఎన్ఏ అవినీతిమయమే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రమాదకారులే..
- అబ్‌కీ బార్ బీజేపీ సర్కార్.. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే..
- కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటులో రాష్ట్రం కీలకం కాబోతోందన్న ప్రధాని

అభివృద్ధి కోసం, వివిధ రంగాల్లో పురోగతి కోసం దేశాల మధ్యనో, రాష్ట్రాల మధ్యనో ఒప్పందాలు కుదరడం సహజం. కానీ రెండు రాజకీయ పార్టీలు, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అవినీతి డీల్ కుదుర్చుకోవడం దుర్మార్గం. బీఆర్ఎస్ సర్కార్ అవినీతి ఢిల్లీ దాకా వ్యాపించింది. ఇలాంటి అవినీతి, అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు దృష్టి పెట్టాయి. వరంగల్‌సభ విజయవంతంతో హైదరాబాద్‌లోని ఓ కుటుంబానికి నిద్ర కరువైనట్టే.

– ప్రధాని మోదీ



### దేశ అభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకం

ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక శక్తిగా దేశం ఎదగడంలో రాష్ట్ర పాత్ర

అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమంలో మోదీ

### కల్వకుంట్ల కుటుంబ బహిష్కరణ!

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి 2లో

### కేసీఆర్ గడీలు బద్దలు కొడతాం

ప్రధాని సభలో బండి సంజయ్ భావోద్వేగ ప్రసంగం 2లో





## ఎస్4 బోగీలో షార్ట్ సర్క్యూట్?

- ఫలక్‌నుమా రైలు ప్రమాదానికి అదే కారణమని అంచనా
- 'సిగరెట్' వల్ల కాదని నిర్ధారణ
- బీబీనగర్ స్టేషన్‌కు రైల్వే అధికారుల బృందం

2లో



## 'వాన్‌పిక్' ఆస్తుల అటాచ్‌మెంట్ చెల్లదు

- వెంటనే ఆ 11,804.78 ఎకరాలను రిలీజ్ చేయండి
- ఈడీకి హైకోర్టు ఉత్తర్వులు.. వాన్‌పిక్‌కు భారీ ఊరట
- 2014, 2017లో 13,221 ఎకరాలను అటాచ్ చేసిన ఈడీ
- గత సెప్టెంబర్‌లో 1,416 ఎకరాల రిలీజ్‌కు ఆదేశాలు
- తాజాగా.. మిగతా 11,804.78 ఎకరాల విడుదలకు లైన్‌క్లియర్
- కీలక తీర్పు వెలువరించిన హైకోర్టు సీజే బెంచ్

2లో

## తెలంగాణకు 'ఎన్‌హెచ్' మణిహారం!

- రూ.1.10 లక్షల కోట్లతో రాష్ట్రంలో ప్రాజెక్టులు
- కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ

2లో



## గుండెల్లో పెట్టుకున్నందుకు థాంక్యూ రాహుల్ సర్

**అమరావతి:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి నేడు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా ఆయనను స్మరిస్తూ ట్వీట్ చేశారు. దీనిపై వైఎస్సార్‌టీపీ అధినేత్రి, వైఎస్ కూతురు షర్మిల స్పందించారు. రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపారు. వైఎస్సార్‌ను గుండెలో పెట్టుకున్నందుకు థాంక్స్ చెప్పారు. "దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకాలను స్మరించు కుంటూ మీ ఆప్యాయతతో కూడిన మాటలకు థాంక్యూ రాహుల్ గాంధీగారూ. డాక్టర్ వైఎస్సార్ మీ గుండెల్లో చిరస్థాయిగా నిలిచినందుకు ధన్యవాదాలు సర్" అని షర్మిల ట్విటర్ వేదికగా పేర్కొన్నారు. "కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గారి జయంతి సందర్భంగా ఆయనకు నా నివా ళులు. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దార్శనికత కలిగిన నాయకుడు. ఎప్పటికీ గుర్తుంచుకోదగిన వ్యక్తి" అని రాహుల్ ట్విటర్‌లో తెలిపారు.



## మోదీ పిట్ట బెదిరింపులకు భయపడం

- ప్రధాని తీరు ఆత్మవంచన, పరనింద అన్నట్టుగా ఉంది: మంత్రి కేటీఆర్
- కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీల దర్యాప్తు అనగానే కలవరపడం
- మోదీ రాష్ట్రానికి వచ్చి అవాకులు, చవాకులు పేలడం పరిపాటైంది

2లో

## బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా బండి

### ఏపీ మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజుకూ జాతీయ కార్యవర్గంలో అవకాశం

**న్యూఢిల్లీ:** కరీంనగర్ ఎంపీ, బీజేపీ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ ను జాతీయ కార్యవర్గ సభ్యుడిగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నియమించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవిలో ఉన్న బండి సంజయ్ స్థానంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని బీజేపీ అధిష్టానం నియమించిన విష యం తెలిసిందే. ఈ నెల 4న ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన భేటీలో సముచిత స్థానం కల్పిస్తామని జేపీ నడ్డా - 2లో

## మహారాష్ట్రతో తెలంగాణది రోటీ బేటీ అనుబంధం

### మహారాష్ట్ర ఘటనలను ప్రజలు గమనిస్తున్నారు: సీఎం కేసీఆర్

### బీఆర్ఎస్‌లోకి షోలాపూర్, నాగ్‌పూర్ ప్రాంతాల నేతలు



**హైదరాబాద్:** దేశంలో ప్రస్తుత రాజకీయాలు పదవుల వెంట పరుగులు తీస్తున్నాయని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్‌రావు వ్యాఖ్యానించారు. పదవుల కోసం తమ పార్టీలనే చీలికలు పేలికలు చేసుకుంటూ ఇతర పార్టీల్లోకి దూకుతున్నారని, మహారాష్ట్రలో ఈ దిశగా జరుగుతున్న ఘటనలను దేశ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని షోలాపూర్, నాగపూర్ తదితర ప్రాంతా లకు చెందిన వివిధ పార్టీల నేతలు శనివారం సీఎం కేసీఆర్ సమక్షంలో తెలంగాణ భవన్ వేదికగా భారత్ రాష్ట్ర సమితిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో తెలంగాణలో సాధించిన అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.

**మనది రోటీ.. బేటీ అనుబంధం**

"వేయి కిలోమీటర్ల మేర సరిహద్దును పంచుకుంటున్న తెలంగాణ, మహా రాష్ట్ర నడుమ 'రోటీ.. బేటీ' సంబంధం ఉంది. రెండు రాష్ట్రాల - 2లో



## మహానేత వైఎస్సార్‌కు ఘనంగా స్మృత్యంజలి

### ఇడుపులపాయలో ఏపీ సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక ప్రార్థనలు

### కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళి

### రాహుల్.. నాటు



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ట్రాక్టరెక్కి పొలం దున్నారు. రైతులతో కలిసి వరి నాటేశారు. ఆ తర్వాత వారితోనే కలిసి, వారు తెచ్చుకున్న ఆహారాన్నే తిన్నారు. రాహుల్ శనివారం ఉదయం ఢిల్లీ నుంచి సిమ్లాకు కారులో బయల్దేరారు. ఆరున్నర గంటల సమయంలో హరియాణా రాష్ట్రం మదీనా గ్రామంలోని ఓ పొలంలో పని చేస్తున్న రైతులను చూసి కాన్వాయ్‌ను ఆపారు. అక్కడ రెండున్నర గంటల పాటు పొలం పనులు చేసి రైతులను ఆశ్చర్యంలో ముంచెత్తారు.

## నాపై హత్యాయత్నం చేసిన వారిని క్షమిస్తున్నా

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. 13 ఏళ్ల క్రితం తనపై జరిగిన హత్యాయత్నం ఘటనలో ప్రాణాలకు తెగించి తనను కాపాడిన మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల, మజ్లిస్ నాయకులు అహ్మద్ సాది, మన్సూర్ అవల్గీ, మహమూద్ అవల్గీలకు రుణపడి ఉంటానన్నారు.

## సిర్పూర్ నుంచి పోటీ చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల కోరిక మేరకు తాను సిర్పూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని వెల్లడించారు. ఈ నియోజకవర్గంలో కొందరు కాంట్రాక్టర్లు, కబ్జాదారులు గూండాగిరీ చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే అనుచరులు రాజ్యాంగేతరశక్తిగా ఎదిగి అధికారులపై దాడులు చేస్తున్నారని, ఈ ప్రాంతంలోని నోటిఫైడ్ భూములు, ప్రభుత్వ భూములు ఆక్రమిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సిర్పూర్ ప్రాంతంలోని మాలి కులస్తులను ఎస్సీ జాబితాలో కలుపుతామని హామీనిచ్చి మోసం చేసిందని గుర్తు చేశారు. బీఎస్పీ గెలిచిన వెంటనే సిర్పూర్ నియోజకవర్గాన్ని అత్యుత్తమంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలోని పలు వీధుల్లో ప్రవీణ్‌కుమార్ పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సిడాం గణపతి, నియోజకవర్గ అధ్యక్షుడు రాంప్రసాద్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ అర్షద్ హుస్సేన్ పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా బండి

(మొదటి పేజీ తరువాయి)

బండి సంజయ్‌కు హామీ ఇచ్చారు. అందులో భాగంగా శనివారం జాతీయ కార్యవర్గ సభ్యులుగా బండి సంజయ్ సహా 10 మంది నాయకులకు అవకాశం కల్పిస్తూ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. బీజేపీ ఏపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు ఉన్నారు.

## మహానేత వైఎస్సార్‌కు స్మృత్యంజలి



**కడప:** దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా శనివారం ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా స్మృత్యంజలి ఘటించారు. ప్రత్యేకంగా అలంకరించిన సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. అక్కడే ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనుబంధాన్ని తలచుకున్నారు. ఈ సందర్భంగా దివంగత మహానేత సతీమణి వైఎస్ విజయమ్మ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. సీఎం వైఎస్ జగన్ కుటుంబ సభ్యులందరితో పాస్టర్ నరేష్‌బాబు ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ఇడుపులపాయ చేరుకున్న సీఎం వైఎస్ జగన్.. సతీమణి వైఎస్ భారతి, తల్లి వైఎస్ విజయమ్మ, దివంగత వైఎస్ జార్జిరెడ్డి సతీమణి వైఎస్ భారతమ్మ, వైవీ స్వర్ణమ్మ, వైఎస్సార్ సోదరుడు వైఎస్ సుధీకర్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, డాక్టర్ ఈసీ సుగుణమ్మ, డాక్టర్ ఈసీ దినేశ్‌రెడ్డిలతో కలిసి వైఎస్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. మరోవైపు ఏపీ, తెలంగాణ వ్యాప్తంగా మహానేత జయంతి వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.

## మహారాష్ట్రతో తెలంగాణది రోటీ బేటీ అనుబంధం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల నడుమ మొదటి నుంచీ సామాజిక బాంధవ్యం, సాంస్కృతిక సారూప్యత ఉంది. ఎంతో అనుబంధమున్న మహారాష్ట్ర నుంచే బీఆర్ఎస్ పార్టీని విస్తరిస్తున్నాం. గడప ముందు నిలబడిన బీఆర్ఎస్‌ను ఆదరిస్తే తెలంగాణలో జరిగినట్టు మహారాష్ట్రలో ప్రగతి ఎందుకు సాధ్యం కాదో చూద్దాం. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో బీఆర్ఎస్‌ను మహారాష్ట్ర మీదుగా యూపీ, మధ్యప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా విస్తరిస్తాం. సాగునీటి ప్రాజెక్టులు సహా తెలంగాణ లో జరుగుతున్న అభివృద్ధిని చూసేందుకు అవసర మైన ఏర్పాట్లు చేస్తాం" అని కేసీఆర్ అన్నారు.

**త్వరలో సోలాపూర్‌లో భారీ బహిరంగ సభ**

'మరో మారు సోలాపూర్ పర్యటనకు రావడానికి వారం రోజుల ముందు మంత్రి హరీశ్‌రావును పంపిస్తా. ప్రజల భాగస్వామ్యంతో భారీ ర్యాలీ తీసి 50 ఎకరాల స్థలంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తాం' అని కేసీఆర్ ప్రకటించారు. తమకు తెలంగాణ కన్నతల్లి అయితే మహారాష్ట్ర పెంచిన తల్లిలాంటిదని బీఆర్ఎస్‌లో చేరిన మహారాష్ట్ర నేతలు అన్నారు. తెలంగాణ నుంచి తమ తాతలు, తండ్రులు వలస వెళ్లి స్థానిక ఆదరణతో ప్రజా ప్రతినిధులుగా కొనసాగుతున్నామన్నారు. కాగా పార్టీలో చేరిన నేతలు కేసీఆర్‌కు స్థానిక గ్రామ దేవత ప్రతిమను అందజేశారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో షోలాపూర్ కార్పొరేటర్లు నగేశ్ వల్యాల్, జుగన్‌బాయ్ అంబేవాలే, సంతోష్ భోంస్లే, మాజీ కార్పొరేటర్ రాజేశ్వరి చవాన్‌తో పాటు సోలాపూర్, నాగపూర్‌కు చెందిన పలువురు నేతలు ఉన్నారు. చేరికల కార్యక్రమాన్ని మంత్రి హరీశ్‌రావు సమన్వయం చేయగా, ఎమ్మెల్యేలు బాల్క సుమన్, ఎ జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీలు తక్కెల్లపల్లి రవీందర్ రావు, మధుసూదనాచారి, మాజీ మంత్రి ఎస్ వేణుగోపాలాచారి, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ల చైర్మన్లు రవీందర్ సింగ్, సోమా భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత అవినీతి సర్కార్

వరంగల్, : దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం కేసీఆర్‌దేనని, ఈ అవినీతి ఢిల్లీ దాకా చేరిందని ప్రధాని మోదీ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిప్రాజెక్టులోనూ అవినీతి ఆరోపణలు ఉన్నాయని.. అవన్నీ బట్టబయలు అవుతాయని పేర్కొన్నారు. ఇలాంటి అవి నీతి, అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు దృష్టిపెట్టాయని చెప్పారు. కేంద్రం తెలంగాణ అభివృద్ధికోసం వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు, పనులు చేసి, పూర్తి సహాయ సహకారాలు అందిస్తే.. కేసీఆర్ సర్కారుకు మాత్రం పొద్దస్తమానం మోదీని, కేంద్రప్రభుత్వాన్ని తిట్టడమే సరిపోయిందని విమర్శించారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఏదోలా మభ్యపెట్టి మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ తెలంగాణ ప్రజలకు అత్యంత ప్రమాదకరంగా మారాయని వ్యాఖ్యానించారు. శనివారం వరంగల్‌లోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో జరిగిన బీజేపీ 'విజయ సంకల్ప సభ'లో మోదీ మాట్లా డారు. ప్రసంగం వివరాలు ఆయన మాటల్లోనే.. "తెలంగాణలో ఒక్క కుటుంబమే అధికార కేంద్రంగా మారింది. తనకు తాను తెలంగాణకు యా జమాని అనుకుంటోంది. ఇలా కుటుంబ పార్టీల పాలనలో తెలంగాణ కూరుకుపోతుందని ప్రజలు ఏనాడూ అనుకోలేదు. దేశవ్యాప్తంగా కుటుంబ పార్టీల డీఎన్ఏ మొత్తం అవినీతిమయమే. వారికి పరివారం, కుటుంబసభ్యులు, పిల్లల భవిష్యత్ తప్ప ప్రజల జీవితాలను మార్చాలని ఉండదు. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అవినీతి కార్యకలాపాలకు పాల్పడితే.. బీఆర్ఎస్ తెలంగాణలో అలాంటి పనితో భ్రష్టు పట్టించింది. తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలను ధోకా చేసింది. ప్రజల నమ్మకాన్ని ముక్కలు చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలతో నిరుద్యోగ యువత, రైతులు, ఇతర వర్గాలకు తీరని నష్టం జరిగింది.

**మేం చెప్పినవన్నీ చేశాం:** బీజేపీ ప్రభుత్వం చెప్పినవన్నీ చేసింది. ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వనివీ నెరవేర్చింది. పేదలకు ఉచిత రేషన్, ఆయుష్మాన్‌భారత్ కింద రూ.5 లక్షల దాకా వైద్య సాయం, ఇంటింటికీ మరుగుదొడ్ల నిర్మాణం, నల్లాల ద్వారా తాగునీటి సరఫరా వంటివి చేపట్టాం. 2014కు పూర్వంతో పోల్చితే తెలంగాణకు కేటాయించిన రైల్వే బడ్జెట్ 17 రెట్లు పెరిగింది. దీనికి పూర్తి భిన్నంగా బీఆర్ఎస్ సర్కార్ అన్నింటా విఫలమైంది. దళితులు, బలహీన వర్గాలను ఈ ప్రభుత్వం మోసం చేస్తోంది. గిరిజనులు, ఆదివాసీలను అభివృద్ధికి దూరం పెడుతోంది. రోడ్లు, తాగునీరు, స్కూళ్లు, ఆస్పత్రులు వంటి వాటిలో చివరి ప్రాధాన్యతగానే గిరిజనులను చూస్తున్నారు. దీనిని దూరం చేసేందుకు కేంద్రం చర్యలు చేపడుతోంది. వారికి రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నాం. 'సికిల్ సెల్ ఎనీమియా' వ్యాధితో బాధపడుతున్న గిరిజనులను ఆదుకునేందుకు ఎన్నో చర్యలు చేపట్టింది. ఈ వ్యాధిని వేళ్ల నుంచి పెకలించేందుకు బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోంది.

**వచ్చేది బీజేపీ ప్రభుత్వమే..:** అబ్‌కీ బార్ బీజేపీ సర్కార్.. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించి బీజేపీ అధికారంలోకి రాబోతోంది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటులో తెలంగాణ కీలకపాత్ర పోషించబోతోంది. వరంగల్ మాకు జనసంఘ్ రోజుల నుంచీ సైద్ధాంతిక భూమికగా నిలుస్తోంది. దేశవ్యాప్తంగా బీజేపీకి రెండే ఎంపీ సీట్లున్నపుడు.. అందులో ఒకదానిని చందుపట్ల జంగారెడ్డి ఇక్కడి నుంచే గెలిచారు. ఇప్పుడు బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయపార్టీగా ఎదిగింది. ఇందులో తెలంగాణ భూమిక కూడా ఉంది. 2021లో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ స్థానాలు గెలిచి ట్రైలర్ చూపించింది. అదొక స్పష్టమైన సంకేతం. ఇప్పుడు కూడా ఇక్కడి నుంచి బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించి బీజేపీ అధికారాన్ని కైవసం చేసుకోబోతోంది.

**తెలుగులో ప్రసంగం మొదలుపెట్టిన మోదీ:** సభలో ప్రధాని మోదీ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "భారత్ మాతా కీ జై.. జై భద్రకాళి మాతా.. అమ్మవారి మహాత్మ్యానికి, సమ్మక్క – సారలమ్మ పౌరుషానికి, రాణీరుద్రమ పరాక్రమానికి ప్రఖ్యాతి గాంచిన వరంగల్‌కు రావడం ఎంతో సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు. తర్వాత హిందీలో మాట్లాడారు.

**తెలంగాణ అభివృద్ధే లక్ష్యం:** దేశం ఆత్మనిర్భర్‌గా నిలవడంలో తెలంగాణ కూడా భాగస్వామి. దేశాభివృద్ధిలో చాలా కీలకం. తెలంగాణ అభివృద్ధే బీజేపీ లక్ష్యం. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని నూతన హంగులతో మొదలుపెట్టాం. కాజీపేట ఫ్యాక్టరీలో తయారయ్యే రైల్వే వ్యాగన్లను దేశవ్యాప్తంగా ఉపయోగించనున్నాం. కోవిడ్ సమయంలో తెలంగాణ పోషించిన పాత్ర మరువలేనిది. వ్యాక్సిన్ల తయారీలో ముందు నిలిచి ప్రపంచాన్ని ఆదుకుంది. మేకిన్ ఇండియాకు తెలంగాణ తయారీదారులు ఎంతో ప్రోత్సాహం ఇచ్చారు. దేశంలో ఏడు మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేస్తుంటే.. అందులో ఒకటి తెలంగాణలో ఉంది.." అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



వరంగల్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ.. మామునూరు ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని చేరుకున్నారు. అర్చకులు, అధికారులు ప్రధానికి మేళతాళాలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. మోదీ గోశాలలో ఆవులకు గ్రాసం తినిపించి, ధ్వజస్తంభం వద్ద జ్యోతి వెలిగించారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు.

# కేసీఆర్ గడీలు బద్దలు కొడతాం

### ప్రధాని సభలో బండి భావోద్వేగ ప్రసంగం



**వరంగల్:** తెలంగాణలో కాషాయ రాజ్యం స్థాపించి, కేసీఆర్ గడీలు బద్దలు కొడతా మని బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. సీఎం కేసీఆర్, ఆయన కుటుంబ పాల నపై విసిగి వేసారిన రాష్ట్ర ప్రజలు ఆయన పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. శనివారం హనుమకొండ ఆర్ట్స్అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ప్రధాని మోదీ సభలో పాల్గొన్న బండి సంజయ్.. భావోద్వేగ ప్రసంగం చేశారు. సాధారణ కార్యకర్తగా ఉన్న తనను పార్టీ, కార్పొరేటర్ స్థాయి నుంచి ఎంపీగా చేసిందని, అంతేకాక రాష్ట్ర అధ్యక్షుడిగా అవకాశమిచ్చిందని.. బీజేపీకి రుణపడి ఉంటానని అన్నారు. 'శిరస్సు వంచి దండాలు పెడుతున్నా.. బీజేపీ జెండాను మోసిన భుజం అన్నా, 140 కోట్ల మంది ప్రజలకు భరోసా ఇచ్చే మహానుభావుడు మోదీ భుజం తడితే ఎట్లా ఉంటదో ఈ నా భుజాన్ని అడిగితే చెబుతుంది'అంటూ భావోద్వేగానికి గురయ్యారు. 'ఒక్కసారి ప్రధాని మోదీ తన నోటినుంచి సంజయ్.. అని ఎప్పుడంటారా? అని ఎదురు చూసిన' అని అన్నారు. ప్రపంచమే బాస్‌గా గుర్తించిన నేత ప్రధాని మోదీ అని కొనియాడారు. 'నన్ను ఎంపీగా గెలిపిం చిన కరీంనగర్ ప్రజలకు దండాలు.. మా జాతీయ నాయకత్వం నన్ను రాష్ట్ర అధ్యక్షుడినిగా చేసింది. మోదీగారు నా భుజం తట్టి బండి.. అంటూ ఆప్యాయంగా పలకరించారు. ఇది నా పూర్వజన్మ సుకృతం. ఈ జన్మకు ఇది చాలు. రాబోయే రోజుల్లో కిషన్‌రెడ్డి నాయకత్వంలో కేసీఆర్ సర్కార్ గడీలను బద్దలు కొడతాం. తెలంగాణలో మోదీ రాజ్యం... కాషాయ రాజ్యం స్థాపిం చేందుకు నిరంతరం కృషి చేస్తాం'అని పేర్కొన్నారు. మోదీ ఏ ముఖం పెట్టుకుని తెలంగాణకు వస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై ఆయన దీటుగా స్పందించారు. 'రూ.6,100 కోట్ల నిధులను తెలంగాణకు తెచ్చేందుకు మోదీ వచ్చారు. వరంగల్‌కు రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీ తేవడానికి వచ్చారు. టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు వచ్చారు'అంటూ ఎదురుదాడి చేశారు. ఆయనను చూస్తేనే కేసీఆర్‌కు జ్వరం, కోవిడ్‌లు వస్తాయని ఎద్దేవా చేశారు

## కల్వకుంట్ల కుటుంబ బహిష్కరణ!



**వరంగల్:** రాష్ట్ర ప్రజలను పచ్చి అబద్ధాలతో మోసం చేస్తున్న కల్వకుంట్ల కుటుంబాన్ని, బీఆర్ఎస్ పార్టీని ప్రజలు బహిష్కరించే సమయం ఎంతో దూరంలో లేదని కేంద్ర పర్యాటక, ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి శాఖల మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ నుంచి ముందు బహిష్కరించాల్సింది సీఎం కేసీఆర్, ఆయన కుటుంబాన్నేనని వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వరంగల్ పర్యటన సందర్భంగా శనివారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రానికి ఏం చేశారని బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇంకా భరించాలని ప్రశ్నించిన ఆయన.. వచ్చే నాలుగు నెలల తర్వాత బీఆర్ ఎస్‌ను ఫామ్‌హౌస్‌కే పరిమితం చేయడం ఖాయమన్నారు. రాష్ట్ర ప్రజలకు కల్వకుంట్ల కుటుంబం అవినీతి, బీఆర్ఎస్ అక్రమాల గురించి అర్థమైందని.. అందుకే అధికార పార్టీలో భయం పట్టుకుందని, త్వరలోనే తెలంగాణలోని అన్ని వర్గాలు సంపూర్ణంగా బీఆర్ఎస్‌ను బహిష్కరించబోతున్నాయని పేర్కొన్నారు.

# తెలంగాణకు 'ఎన్‌హెచ్' మణిహారం!

### రూ.1.10 లక్షల కోట్లతో రాష్ట్రంలో ప్రాజెక్టులు

### కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ

**వరంగల్:** జాతీయ రహదారుల మణిహారంగా తెలంగాణ మారుతోందని కేంద్ర ఉపరితల రవాణా, రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తోందని, గతిశక్తి పథకంలో భాగంగా రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో రహదారుల నిర్మాణానికి కేంద్రం పెద్దపీట వేయాలని నిర్ణయం తీసుకుందని, ఇప్పటివరకు రూ.లక్షా పదివేల కోట్లతో ప్రాజెక్టులు చేపట్టినట్లు తెలిపారు. వరంగల్–ఖమ్మం జిల్లాల పరిధిలో నాలుగు లైన్ల రహదారుల నిర్మాణానికి రూ.2,235 కోట్ల నిధులు కేటాయించామన్నారు. వరంగల్ –ఖమ్మం (ఎన్‌హెచ్–163) రహదారిపై వరంగల్ జిల్లా వెంకటాపూర్ గ్రామం నుంచి మహబూబాబాద్ జిల్లాలోని తాళ్లసేనకేశ గ్రామం వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి రూ. 1,111.76 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ రహదారికి కొనసాగింపుగా తాళ్లసేనకేశ గ్రామం నుంచి ఖమ్మం జిల్లాలోని వెంకటాయపాలెం వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి మరో రూ.1,123.32 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈరెండు రహదారులను కలిపి 70 కిలోమీటర్ల రహదారిని 'హైబ్రిడ్ అన్యుటీ మోడ్'లో నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. మంచిర్యాల–వరంగల్–విజయవాడ, కరీంనగర్–వరంగల్‌తో పాటు హైదరాబాద్, నాగపూర్, విజయవాడ, విశాఖపట్నంను కలిపేలా పలు జాతీయ రహదారులు నిర్మిస్తున్నట్లు తెలిపారు.

## 'వాన్‌పిక్' ఆస్తుల అటాచ్‌మెంట్ చెల్లదు

**హైదరాబాద్:** ప్రకాశం, గుంటూరు జిల్లాల్లోని వాడరేవు–నిజాంపట్నం పోర్ట్స్ అండ్ ఇండస్ట్రియల్ కారిడార్ ప్రాజెక్టు (వాన్‌పిక్) కోసం సేకరించిన 11,804.78 ఎకరాల అసైన్డ్ భూమిని అటాచ్‌మెంట్ నుంచి వెంటనే విడుదల చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఆ జప్తు చెల్లదని సీజే ధర్మాసనం కీలక తీర్పునిచ్చింది. అంతేకాక.. 11,804.78 ఎకరాల భూమిని జప్తుచేస్తూ ఈడీ జారీచేసిన ఉత్తర్వులను, వాటిని అడ్జ్యుడికేటింగ్ అథారిటీ సమర్థించడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అలాగే, వాన్‌పిక్ భూముల జప్తును కొనసాగిస్తూ, భూముల విడుదల కోసం మనీలాండరింగ్ నిరోధక ప్రత్యేక న్యాయస్థానాన్ని ఆశ్రయించాలంటూ వాన్‌పిక్‌కు అప్పిలేట్ ట్రిబ్యునల్ సూచించడం కూడా సరికాదంది. ఒకవైపు ఆస్తుల జప్తు చట్టవిరుద్ధమని చెబుతూనే విడుదలకు కింది కోర్టును ఆశ్రయించమని ట్రిబ్యునల్ ఎలా సూచిస్తుందని ప్రశ్నించింది. ఈ మేరకు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డిల ధర్మాసనం తీర్పునిచ్చింది.

# మోదీ పిట్ట బెదిరింపులకు భయపడం

**హైదరాబాద్:** ప్రధాని మోదీ మరోసారి తెలంగాణ ప్రజలను మోసగించారని.. ఎన్నోఏళ్ల కల అయిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి ఎగనామం పెట్టి, చిన్న వ్యాగన్ రిపేర్ షాప్‌కు శంకుస్థాపన చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కె.తారక రామారావు ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై కేంద్ర ఏజెన్సీలు దృష్టిపెట్టాయంటూ మోదీ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలకు తాము భయపడే ప్రసక్తే లేదని, ఇలాంటి ఉడత ఊపులు, పిట్ట బెదిరింపులకు కలవరపడే ప్రభుత్వం, నాయకత్వం తమది కాదని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "తెలంగాణ ప్రజలు 45ఏళ్లుగా ఎదురు చూస్తున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని మోదీ ఎగనామం పెట్టారు. రూ.20వేల కోట్ల విలువైన ఫ్యాక్టరీని తన సొంత రాష్ట్రం గుజరాత్‌కు మోసపూరితంగా తరలించుకుపోయారు. సబ్‌కా సాత్ –సబ్‌కా వికాస్ అనే నినాదం గుజరాత్‌కా సాత్, గుజరాత్‌కా వికాస్‌గా మారిపోయింది. తెలంగాణ గత తొమ్మిదేళ్లలో కోరిన దేన్నీ కేంద్రం మంజూరు చేయలేదు. బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పా టు, సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పునః ప్రారంభంతోపాటు జాతీయ రహదారి ప్రాజెక్టులు, నూతన రైల్వే లైన్లు, ఉన్న రైల్వే లైన్ల బలోపేతం వంటి అన్ని రకాల డిమాండ్లను పక్కన పెట్టారు.

**మోదీవన్నీ అసత్యాలే..**

ప్రధాని పర్యటన మొత్తం ఆత్మవంచన, పరనింద అన్న తీరుగా కొనసాగింది. ప్రధాని రాష్ట్రానికి వచ్చిన ప్రతిసారీ తెలంగాణ ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలడం, అసత్యాలు మాట్లాడడం పరిపాటైంది. దేశంలో ఎన్నడూ లేనంత నిరుద్యోగాన్ని పెంచిన ప్రధాని మోదీని ఉద్యోగాలపై ప్రశ్నిస్తే.. పకోడీలు వేసుకోవడం కూడా ఉద్యోగమే అంటూ అవహేళన చేశారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న సుమారు 16 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను నింపకుండా, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్న ప్రధాని.. తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై మాట్లాడటం గురవింద గింజ సామెత కన్నా హీనంగా ఉంది.

**అన్ని వర్గాలకూ అన్యాయమే..**

రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీ కోసం తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన చట్టాన్ని గతంలో బీజేపీ నేత, ప్రస్తుత గవర్నర్ తమిళిసై తొక్కిపెట్టిన విషయంపై ప్రధాని స్పందించకుండా ఖాళీల గురించి మాట్లాడారు. సెంట్రల్ యూనివర్సిటీల ఖాళీలు ప్రధానికి కనిపించలేదా? తెలంగాణ ప్రభుత్వ బడుల వ్యవస్థ గురించి అసత్యాలు మాట్లాడారు. వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకొచ్చి 700 మంది రైతుల మరణాలకు కారణమైన ప్రధాని ఈరోజు వ్యవసాయ రంగం గురించి మాట్లాడడం దుర్మార్గం. ఆదివాసీలు, గిరిజనుల సంక్షేమం గురించి ప్రస్తావించిన ప్రధానికి.. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణకు ఇవ్వాల్సిన గిరిజన విశ్వవిద్యాలయాన్ని తొక్కిపెట్టిన విషయం తెలియదా?

**కుటుంబపాలన అంటే నవ్వుతారు**

ప్రధాని మోదీ కుటుంబ పాలన గురించి మాట్లాడటం దారుణం. అనేక రాష్ట్రాల్లో బీజేపీ నాయకుల నుంచి తన కేబినెట్లో మంత్రుల వరకు వారసత్వ రాజకీయాల నుంచి వచ్చిన వారేనన్న విషయాన్ని ప్రధాని గుర్తుంచుకుంటే మంచిది. తెలంగాణ రాష్ట్రాన్ని ఒక కుటుంబంగా, తెలంగాణ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి వారి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్న తెలంగాణ కుటుంబ పార్టీ మాది.." అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఎస్4 బోగీలో షార్ట్ సర్క్యూట్?

**యాదాద్రి/బీబీనగర్:** ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ రైలు ఎస్–4లో షార్ట్ సర్క్యూట్‌తోనే అగ్ని ప్రమాదం జరిగిందని ఫోరెన్సిక్ నిపుణులు ఉన్నత్యాధికారులకు నివేదిక పంపినట్లు సమాచారం. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మాయిపల్లి–పగిడిపల్లి మధ్యన శుక్రవారం ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ రైలుకు జరిగిన అగ్ని ప్రమాదంపై రైల్వే అధికారులు శనివారం ఉన్నత స్థాయి విచారణ చేపట్టారు. రైల్వే శాఖకు చెందిన ఎలక్ట్రానిక్ విభాగం సిబ్బంది బోగీలకు కింది భాగంలో గల బ్యాటరీలను క్షుణంగా పరిశీలించారు. బ్యాటరీల ద్వారా షార్ట్‌సర్క్యూట్ తలెత్తివుండవచ్చని అనుమానిస్తున్నారు. సిగరెట్ తాగి ప్రయాణికులు ఎవరైనా టాయిలెట్‌లలో పడిమేయడంతో అగ్గి రాజుకుందా అన్న కోణంలో విచారణ చేయగా అలాంటి ఆనవాళ్లు లేనట్లు అధికారులు ఒక స్పష్టతకు వచ్చారు. విచారణకు సంబంధించిన పూర్తి నివేదికను సిద్ధం చేశారు.

**32విభాగాల అధికారుల విచారణ**

ఘటనపై 32 విభాగాలకు చెందిన రైల్వే, రాష్ట్ర పోలీస్ అధికారులు విచారణ ప్రారంభించారు. బీబీనగర్ రైల్వేస్టేషన్‌లో ఉంచిన కాలిపోయిన బోగీలను శనివారం సుమారు 50 మంది అధికారులు పరిశీలించారు. ఎస్–4 బోగీతో పాటు కాలిపోయిన అన్ని బోగీల బ్యాటరీలను క్షుణ్ణంగా పరిశీలించారు. రిజర్వేషన్ బోగీల్లో సెల్‌ఫోన్ చార్జింగ్ సాకెట్‌లలో ఏమైనా స్పార్క్ వచ్చిందా, లేక రైలు చక్రాల కింద నిప్పు రవ్వలు లేచి బోగీ అంటుకుందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. కాగా, కాలిపోయిన బోగీల్లో అధికారులకు బంగారు, వెండి ఆభరణాలు లభించాయి. అవి కాలిపోయి నల్లగా మారాయి. అలాగే లాప్‌టాప్, సెల్‌ఫోన్‌లు, సెల్‌ఫోన్ చార్జర్‌లు కాలిపోయి కన్పించాయి.

# నాగార్జునసాగర్‌లో జరిగే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య



సూర్యాపేట: జులై 8(వాయిస్ టుడే) ఈనెల 18 నుండి 19 వరకు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లో జరిగే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుండి చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తూ చట్టం రద్దుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ప్రతి ఏటా బడ్జెట్ తగ్గిస్తూ కూలీల నోట్లో మట్టి కొడుతుందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టం కూలీలకు వరం లాంటిదని ఈ చట్టం రావడం మూలంగా వ్యవసాయ కార్మికులకు ఉపాధి దొరికిందని అన్నారు. వలసల నివారణ కోసం తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టం మౌలిక స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడం దుర్మార్గమైన చర్యని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టం రావడం మూలంగా వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు పెరిగాయని గుర్తు చేశారు. తద్వారా ఈ దేశంలో ఉన్న కోట్లాదిమంది వ్యవసాయ కార్మికులు రెండు పూటలా కడుపునిండా భోజనం చేశారని అన్నారు. అలాంటి చట్టాన్ని రద్దు చేస్తే పేదలు ఆకలి చావులకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో 22 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు రెక్కాడితే కానీ డొక్కాడని పేద ప్రజలు ఉన్నారని, వారికి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమగ్ర కేంద్ర శాసన చట్టం తీసుకురావాలని కోరారు. ఉపాధి హామీ లో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. సమాజంలో నూటికి 70 శాతం మంది ఉన్న వ్యవసాయ కార్మికులు పుట్టడు కష్టంతో ఉంటూ సంపదను సృష్టిస్తూ సమాజానికి భోజనం పెడుతున్న వీరికి ఉండటానికి ఇల్లు, జబ్బు చేస్తే వైద్యం ,పిల్లలకు విద్య అందుబాటులో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయంలో యాంత్రీకరణ రావడం మూలంగా వ్యవసాయ కార్మికులకు పని దొరకడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న దవాలకోరు విధానాల వల్ల రోజురోజుకు పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పేద ప్రజల కు సరైన పౌష్టికాహారం లేక తరచూ అనారోగ్యానికి, గురవుతూ రోగాలు, నొప్పులు, విష జ్వరాలు,వంటి ప్రాణాంతక వ్యాధుల గురై మరణిస్తున్నారని అన్నారు. పాలకవర్గాలు సంక్షేమం పేరుతో ఓట్లు దండుకుంటూ ఓడ ఎక్కిందాకా ఓడ మల్లయ్య వాడ దిగినాక బోడ మల్లయ్య అన్న చందంగా అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమాన్ని సమాధి చేస్తున్నారని విమర్శించారు. పేదలందరికీ ఇల్లు కట్టించాల్సిన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పేదల పట్ల చవితి తల్లి ప్రేమ చూపుతున్నాయని విమర్శించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకం కింద నిర్మించే ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు కేటాయించి పేదల ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. జూలై 17న ఉపాధి హామీ చట్ట రక్షణ- ఉపాధి కూలీల పాత్ర అనే అంశంపై మిర్యాలగూడ పట్టణంలో జాతీయ సెమినార్ జరుగుతుందని ఈ సెమినార్ కు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు రాజ్యసభ సభ్యులు శివదాసన్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ. విజయ రాఘవన్, బి. వెంకట్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సెమినార్ కు ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి పెద్ద ఎత్తున వ్యవసాయ కార్మికులను, ఉపాధి కూలీలను తరలిస్తున్నామని ఈ సదస్సుకు సూర్యాపేట జిల్లా నుండి పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు, నల్గొండ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం ,జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగా జానయ్య, నారసాని వెంకటేశ్వర్లు, పోసనబోయిన హుస్సేన్, జిల్లా సహాయ కార్యదర్శి పఠాన్ మహబూబ్ అలీ, నల్ల మేకల అంజయ్య ,కడెం కుమార్ ,జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, దోసపాటి భిక్షం, ఉయ్యాల పారిజాత, గుంజ వెంకటేశ్వర్లు , కొండమడుగుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడంలో గోరింటాకు వేడుకలు!



పెద్దపల్లి జిల్లా: జూన్ 8 (వాయిస్ టుడే న్యూస్) గోదావరిఖని. సింగరేణి అధికారుల నివాసం బంగ్లోస్ ఏరియా నందు నెలకొన్న దుర్గదేవి అమ్మవారి ఆలయం నందు ఆషాడ మాసమును సందర్భముగా గోరింటాకు వేడుకలు నిర్వహించారు. వేడుకలలో సింగరేణి సేవా సమితి ఆర్జీ-1 అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాసు ఆద్వర్యంలో అధికారుల సతీమణులు మరియు మహిళలు, యువతులతో చేతులకు గోరింటాకు పెట్టడం జరిగినది.

ఈ సందర్భముగా మేడం మాట్లడుతూ.. ప్రతి ఏడాది ఆషాడ మాసంలో వర్షాలు పడటం వలన వాతవరం చల్లబడి ఒంట్లో వేడి అలాగే ఉటుంది బయటి వాతవరణానికి సమానంగా మన శరీరం మారదు గోరింటాకులో వేడిని తగ్గించే గుణం ఉన్నందున రోగ నిరోధక శక్తిని పెంచి రక్త ప్రసరణ సక్రమముగా జరిగేలా చేస్తుంది. గోరింటాకు ముద్దగా నూరి పెట్టుకోవడం వలన వర్షకాలంలో నిత్యం కాళ్ళు చేతులు తడవడం వలన అనేకరకాల సక్రమించు వ్యాదులను అరికట్టుతుందని కృతిమమైన రసాయనిక రంగులతో ఎలర్జి ఏర్పాడుతుందని అందరు గోరింటాకు పెట్టుకొని ఆరోగ్యాన్ని సంరంక్షించుకోవలని తెలిపారు.

## మోదీ పర్యటన కారణంతో అక్రమ అరెస్టులకు బయపడేది లేదు



వరంగల్(వాయిస్ టుడే): బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ తూర్పు భారత ప్రధాని నరేంద్ర మోదీ సభ పేరు తో బీ. ఎస్. పి. పార్టీ నాయకులను ముందస్తు అరెస్ట్ చెయ్యడం సరైనది కాదని, అరచెయ్యి ని అడ్డు పెట్టి సూర్య క్రాంతినీ ఆపలేరని, బీ. ఎస్. పి. పార్టీ ని క్యాడర్ ను ఎవ్వరు ఆపలేరని వరంగల్ తూర్పు మహిళా కన్వీనర్ సోమ లక్ష్మి మండి పడ్డారు. పార్టీ వరంగల్ తూర్పు అధ్యక్షులు జన్ను భరత్ మాట్లాడుతూ కెసిఆర్ కారును,మోడీ పువ్వును. మా ఏనుగులతో తొక్కిస్తామని, ఎంత అణిచి వేస్తే అంతే ఉవ్వెత్తున ఎగిసి పడతామని తెలంగాణ లో నీలి బహుజన జండాను ఎగురావేస్తా మని , డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ ముఖ్య మంత్రి అయ్యేవరకు ఎటువంటి అరెస్ట్ లకు, బెధరమని పార్టీ కోసం ప్రాణాలు సైతం ఇవ్వడానికైనా సిద్ధంగా వున్నామని భరత్ అన్నాడు, అరెస్ట్ అయినా వారిలో వరంగల్ తూర్పు అధ్యక్షులు జన్ను భరత్, వరంగల్ జిల్లా నాయకులు జన్ను అనిల్ కుమార్, వరంగల్ తూర్పు ఆర్గనైజర్ ఆకారపు శ్రీకాంత్ తదితరులు అరెస్ట్ అయ్యారని సోమ లక్ష్మి తెలిపారు.

## విభజన హామీలను, ఉద్యోగ సమస్యను పరిష్కరించకుండా తెలంగాణలో తిరగడానికి సిగ్గు లేదా

### కాసాని కిషోర్ డివైఎఫ్ జిల్లా అధ్యక్షులు

### మోడీ తెలంగాణ పర్యటన వ్యతిరేకిస్తూ డివైఎఫ్ఐ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన




**సూర్యాపేట, జూలై 8(వాయిస్ టుడే):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్ వద్ద డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మోడీ తెలంగాణ పర్యటన నిరసిస్తూ ప్లే కార్డు ప్రదర్శిస్తు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ మాట్లాడుతూ విభజన సందర్భంగా తెలంగాణకి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో మోడి ఎలా పర్యటిస్తారని ప్రశ్నించారు, ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని చెప్పి మోసం చేశారని ఆయన ధ్వజమెత్తారు, అలాగే రాష్ట్రంలో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మెడికల్ కాలేజ్ ఐఐటి,ఐఐఎం, త్రిబుల్ ఐటీ ,గిరిజన మైనింగ్ యూనివర్సిటీలు ఎటుపోయాయని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా తెలంగాణల పర్యటనకు రావడానికి సిగ్గులేదా అని దోజమెత్తారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసే అధికారంలోకి వచ్చి ఇంతవరకు ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయకుండా ఇంకా మోసం చేయాలని చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ ఉన్న ఉద్యోగాలను కూడా పీకేస్తున్నారని ఈ విషయాన్ని యువత గమనించాలని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో మోడీ పర్యటించి అర్హత లేదని సిగ్గుంటే ఇవన్నీ అమలు చేసి తెలంగాణకు రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి పట్నం జిల్లా కార్యదర్శి జే నరసింహారావు ప్రజానాట్యమండలి కార్యదర్శి వేల్పుల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు కేసగాని భద్రయ్య, ఎండి జహంగీర్, బచ్చలకూర రాంబాబు, సురేష్ పాల్గొన్నారు

# ఘనంగా మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి వేడుకలు

**మునగాల, జూలై 8(వాయిస్ టుడే):** మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ కాసర్ల కోటేశ్వరావు, ఎండి రషీద్ ,చింతకాయల శ్రీనివాస్ , గంధం అంజయ్య ,హాజరై రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాసర్ల కోటయ్య గారు మాట్లాడుతూ నేడు దేశంలోనే తొలిసారి రాజీవ్ ఆరోగ్యశ్రీ ,108 104 ఉచిత కరెంటు ,జలయజ్ఞం ,పొదుపు సంఘాలకు, పాల వడ్డీ రుణాలు లాంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని రాష్ట్రం విడిపోయిన ప్రభుత్వాలు మారిన ఈ పథకాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని వారన్నారు ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్ , మునగాల మండల కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి పసుపులేటి గోపి ,యూత్ కాంగ్రెస్ నాయకులు అమర గాని కార్తీక్ ,సంగిశెట్టి సుధాకర్, ఎం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు





## బీఎస్పీ పార్టీలో చేరిక..!

### రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

గోదావరిఖని, (వాయిస్ టుడే): బీఎస్పీ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ ఆధ్యక్షతనలో ఎన్టీపీసీ టీవీ గార్డెన్స్ లో బీఎస్పీ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ సీనియర్ నాయకులు దేవునూరి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఇతర పార్టీల నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు బీఎస్పీ పార్టీ లో చేరడం జరిగింది. వారందరికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పార్టీ కండువాలు కప్పి బీఎస్పీ పార్టీ లోకి ఆహ్వానించారు.. కాంగ్రెస్ యంగ్ బ్రిగేడ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలుక రాంమూర్తి, మైనారిటీ నాయకులు యండి.పాషా తో పాటు 150 మంది బీఎస్పీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సమావేశంలో బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు కాసిపేట స్వామి, జిల్లాప్రధాన కార్యదర్శి రాజనర్సయ్య, ఇంకొక ఇంచార్జ్ జింక ఉదయ్, పార్టీ సీనియర్ నాయకులు జనగామ మల్లేష్, విజయగిరి రాము, సిరికొండ సది, కాసర్ల పోషమల్లు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ ఉద్యోగుల దీక్షకు బీజేపీ మద్దతు

మంథని, జూలై 8 (వాయిస్ టుడే): గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత రెండు రోజుల నుండి చేస్తున్న దీక్షా శిబిరాన్ని ఈరోజు బిజెపి పార్టీ బృందం సందర్శించి వారి పోరాటానికి భారతీయ జనతా పార్టీ బిజెపి మంథని మండల కమిటీ మరియు మంథని పట్టణ కమిటీ తరపున సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండదని బూటకపు హామీలిచ్చి చిన్నచిన్న ఉద్యోగులపై అధిక పని భారం మోపడమే కాకుండా కనీసం వారికి జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొందని గ్రామపంచాయతీ కారోబార్లకు గత ఐదు నెలల నుండి జీతాలు చెల్లించలేదని వారి కుటుంబాలు ఏ విధంగా జీవనం కొనసాగించాలో అయోమయ పరిస్థితిలో ఉన్నారని తక్షణమే వారి జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్స్ లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి వారికి పిఆర్సి విధానాన్ని అమలుపరిచి పర్మినెంట్ చేయాలని అదేవిధంగా 12 గంటల దినాన్ని పెట్టి వారిచే వ్యక్తి చాకిరీ విధానానికి స్వస్తి పలికి ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని అదేవిధంగా అర్హతలు ఉన్న కారోబార్లను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోషన్లు ఇవ్వాలని, గ్రామపంచాయతీ ఉద్యోగులకు ఈఎస్ఐ, పిఎఫ్ లాంటి కనీస మౌలిక ఏర్పాట్లు చేయాలని లేనిచో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల ఇంచార్జ్ పోతర వేణి క్రాంతి, ఉప అధ్యక్షులు బూడిద రాజు ,రేపాక శంకర్, పట్టణ ఉప అధ్యక్షులు దాసరి శ్రవణ్ ,బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బుర్ర రాజు గౌడ్. రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భోజనశాలను ప్రారంభించిన సర్పంచ్



పరకాల (వాయిస్ టుడే) గీసుకొండ మండలం మరియపురం గ్రామంలో సర్పంచ్ అల్లం బాల్రెడ్డి తన సొంత ఖర్చులతో సెయింట్ జాన్ పాఠశాల విద్యార్థుల కోసం భోజనశాల ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సమాజంలో చదువుతూనే గుర్తింపు గౌరవం లభిస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ రాజా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని మోడీకి స్వాగతం పలికిన గంట రవికుమార్



వరంగల్(వాయిస్ టుడే): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఓరుగల్లు లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి శనివారం నాడు రాష్టానికి వచ్చారు. హకీంపేట నుంచి వరంగల్ లోని మామూనూరు ఎయిర్ ఫోర్ట్ కు హెలీప్యాడ్ ద్వారా చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీకి వరంగల్ తూర్పు నేత బిజెపి నాయకులు గంట రవికుమార్ ఘన స్వాగతం పలికారు. నిర్ణీత సంఖ్యలోనే నేతలను అనుమతించగా.. గంట రవికుమార్ మామూనూరు ఎయిర్ పోర్ట్ కు వెళ్లి ప్రధాని మోడీ నీ స్వాగతించారు. అనంతరం పీఎం కాన్వాయ్ వెనక భద్రకాళి ఆలయానికి, అక్కడి నుంచి హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలోని విజయ సంకల్ప సభకు చేరుకున్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం 9 జులై 2023



## జీవో నెం 60ను అమలు పరచి కనీస వేతనం అమలు చేయాలి

మునగాల 08 జులై 2023 (వాయిస్ టుడే) : రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు బిలు కలెక్టర్లు కారోబార్ల సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోంపంగు రాధాకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం గ్రామపంచాయతీ కార్మికులు మునగాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మూడో రోజు సమ్మెను ఉద్దేశించి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సో%శీ%పంగు రాధాకృష్ణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కార్మికులకు కనీస వేతనాలు వెంటనే సవరించాలని జీవో నెంబర్ 51 ని రద్దు పరిసి 60జీవోను అమలుపరిచి. పి ఆర్ సి లో సూచించిన మేరకు కార్మికులు కనీస వేతనం రూ 19000/–లు ఇవ్వాలని, కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలలకూర స్వరాజ్యం, గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు గురవమ్మ, రాజేష్, వెంకటేశ్వర్లు, సుందరయ్య,వీరయ్య, వసరాం,ముత్తయ్య, లక్ష్మణ్ ఉదయమా, రేణుక, నాగేంద్ర, నాగరాజు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సీఎం కేసీఆర్ పాలన ఈ దేశానికి దిక్సూచి: బాణాల కవిత నాగరాజ్



కోదాడ /నడిగూడెం :జులై 8(వాయిస్ టుడే) తెలంగాణ సీఎం కేసీఆర్ పాలన ఈ దేశానికి దిక్సూచి.... బాణాల కవిత నాగరాజ్. మొన్న జరిగిన అమెరికా పర్యటనలో అక్కడి ప్రెస్ మీట్ లో ముస్లింలపై దాడి జరిగిన సంఘటనపై ఒక మహిళ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక దాట వేసిన ప్రధాని మోడీ ఇక్కడికి వచ్చి తెలంగాణ సమాజాన్ని గత తొమ్మిదేళ్లలో ఎటువంటి మత ఘర్షణలేని తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం పై విమర్శలు చేయడం పట్ల ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు..తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ సమాజం మొత్తం కేసీఆర్ కి అండగా ఉంటారని అన్నారు.ఢిల్లీలో అవార్డు ఇచ్చుకుంటూ తెలంగాణలో గల్లీలో విమర్శించడానికి వచ్చిన దేశ ప్రధాని ఆయన స్థాయిని తగ్గించి మాట్లాడటం సమంజసం కాదు ఎందుకంటే తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో అవార్డు ఇచ్చినటువంటి కేంద్ర ప్రభుత్వానికి ఈ దేశానికి ప్రధానమంత్రిగా ఉన్న మోడీ గారు అవార్డు ఇచ్చి మెచ్చుకుంటూ ఇక్కడ వచ్చి పాలన బాగలేదంట అని అనడం సమంజసం కాదు.. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన యూనివర్సిటీకి ఏర్పాటు చేయడానికి పర్మిషన్ కూడా మోడీ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి ఒక చేతగానితనంగా భావించవచ్చు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కాపీ కొడుతూ తెలంగాణ ప్రభుత్వం బిఆర్ఎస్ పేరుతో దేశ స్థాయిలో విస్తరించడానికి సిద్ధమైన తరుణంలో ఈ వరంగల్ పర్యటన పూర్తిగా ఆత్మవంచన ఎదుటివారిపై నింద వేయటం వల్ల విఫలమైందని స్థానిక విలేకరుల సమావేశంలో జిల్లా పరిషత్ స్థాయి సోషల్ అండ్ వెల్ఫేర్ స్టాండింగ్ చైర్పర్సన్ బాణాల కవిత నాగరాజు అన్నారు, ఈరోజు వరంగల్లో జరిగిన మోడీ సభ అట్టర్ ఫ్లాప్ అని అన్నారు.



## ఘనంగా వై. యస్. రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు

హుజూర్ నగర్ జులై 8 (వాయిస్ టుడే): పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో శనివారం వై. యస్. రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యడవెల్లి వీరబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కస్తాల. శ్రావణ్ కుమార్, మాజీ. జడ్పీటీసీ గల్లా. వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ వైయస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజల శ్రేయస్సు కోసం అందరికి వైద్యం అందుబాటులో ఉండాలని ఆరోగ్యశ్రీ పథకం, రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్,108 సేవలను ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సేవలను అందించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య, గొట్టేముక్కుల రాములు, మాజి కౌన్సిలర్ కంకణాల పుల్లయ్య, ఐ యన్ టి యు సి నాయకులు మేళ్లచెర్వు ముక్కంటి, పాశం రామరాజు, ముషం సత్యనారాయణ, లచ్చిమల్ల నాగేశ్వరావు, అంజనపల్లి సుదర్శన్, పోతనబోయిన రామ్మూర్తి, దాసరి పున్నయ్య, రెడపంగు రాము, కస్తాల సైదులు, కస్తాల ముత్తయ్య ,

దొంతగాని జగన్, బంటు సైదులు, రాజాక్ బాబా, రేపాకుల కోటయ్య, పాలడుగుల వెంకటేశ్వర్లు, సమ్మెట సుబ్బరాజు, కందుకూరి రాము, ఉదండు వీరబాబు, మహిళా నాయకురాలు చప్పిడి సావిత్రి, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ మోడీ అభివృద్ధి కార్యక్రమాలకు



బీబీనగర్ (వాయిస్ టుడే): మోడీ బహిరంగ సభను జయప్రదం చేయుట గురించి బీబీనగర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ బిజెపి మండల అధ్యక్షులు జంగారెడ్డి, వెంపటి సుదర్శన్,అడ్వకేట్ దొంతి రెడ్డి,జగన్మోహన్ రెడ్డి, బిట్ల రవి రామచందర్, ఆముదాల మల్లేశం,ఆముదాల రాజేందర్,డీకొండ సత్యనారాయణ,బర్ల ఐలయ్య, మద్దూరి జంగయ్య,గూడూరు శ్రీనివాస్ రెడ్డి,సురేష్,మురళి, అమర్ గౌడ్,శ్రీరామ్ శ్రీను బీబీనగర్ టౌన్ ప్రెసిడెంట్ పరంకుశం తదితరులు పాల్గొన్నారు.

# విభజన హామీలు అమలు చేయని ప్రధాని మనకొద్దు

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు



హుజూర్ నగర్ జులై 8 (వాయిస్ టుడే): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రధాని నరేంద్ర మోడీ మనకొద్దని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. శనివారం భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను నిరసిస్తూ హుజూర్ నగర్ పట్టణంలోని ఇందిరా సెంటర్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నల్ల కండువాలు, బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలు అమలు చేయని ప్రధాని మోడీకి తెలంగాణలో పర్యటించే అర్హత లేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమ చూపుతుందన్నారు. ప్రధాని పర్యటనను సాకుగా చూపి సిపిఐ నాయకులను నిర్బంధంలోకి తీసుకోవడాన్ని ఖండించారు. మతతత్వ బిజెపికి తెలంగాణలో చోటు లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, నాయకులు యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, బాదే నరసయ్య, పశ్య వెంకట్ రెడ్డి, ఇందిరాల వెంకటేశ్వర్లు, గుండెబోయిన వెంకన్న, చేన్న గాని సైదులు, కుడి తొట్టి స్వామి, రుద్రయ్య, జక్కుల రమణ పాల్గొన్నారు.



## శెట్టి సరోజినమ్మ మృతి బాధాకరం

### ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నడిగూడెం, జూలై8(వాయిస్ టుడే): శెట్టి సరోజినమ్మ మృతి బాధాకరమని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం నడిగూడెం మండలం సిరిపురం గ్రామంలో ఆమె పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు దేవబత్తిని సురేష్ ప్రసాద్, చలపతి, గ్రామ శాఖ అధ్యక్షులు మొక్క రామయ్య, నాయకులు ఎలగొండ నాగేశ్వరరావు, శెట్టి సతీష్ , శ్రీహరి,తిరపయ్య, లక్ష్మయ్య, మొక్క నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు..



కామారెడ్డి జిల్లా:జులై 08(వాయిస్ టుడే ప్రతినిధి) మాచారెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ మరియు ఎన్ ఎస్ యు ఐ అద్వర్యములో వైఎస్ రాజ శేఖర్ రెడ్డి జయంతి రోజున వై.ఎస్ రాజ శేఖర్ రెడ్డి విగ్రహానికి పులామల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోరింటాలా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు ఆశ దీపం మన రాజన్న అని ఆయన చేసిన పథకాలు ఈ రోజు తెలంగాణా లో ఉన్న ప్రతి రైతు బిడ్డ మరియు ప్రతి కుటుంబం రాజన్న మది లో ఉన్నారని రాజన్న చేసిన ఉచిత కరంటు అయిన ఆరోగ్య శ్రీ అయిన మరియు 108 అంబులెన్స్ అయిన ప్రతి వ్యక్తి గుండెల్లో నిలేచి పోయినా నాయకుడు మన రాజన్న అని గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గొరంటలా భాస్కర్ గౌడ్,ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు నుతికడి బద్రి సుధాకర్ రెడ్డి, స్వామి గౌడ్ బన్నీ రోషన్ పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుడు యాది రెడ్డి విగ్రహాన్ని ప్రతిష్టిస్తాము: ఎంపీ జిరంజిత్ రెడ్డి



చేవెళ్ల..జూలై 8 (వాయిస్ టుడే), తెలంగాణ రాష్ట్రం రావడానికి ఉద్యమంలో అమరుడైన యాదిరెడ్డి విగ్రహాన్ని మోయినాబాద్ చౌరస్తాలో ప్రతిష్టాపన చేస్తామని అన్నారు.యాది రెడ్డి తల్లి చంద్రమ్మకు డబుల్ బెడ్ రూం ఇల్లు, ఇంటి స్థలం పట్టాను స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో భాగంగా డిల్లీలో అమరుడైన యాది రెడ్డి శవాన్ని ఇవ్వకుండా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం నానా యాగీ చేశారని మండి పడ్డారు. నాడు రాష్ట్ర సాధనలో ఉన్న ఉద్యమ నాయకులు కొట్లాడి యాది రెడ్డి శవాన్ని ఇక్కడికి తీసుకుని వచ్చారు అన్నాడు. అమరుల త్యాగంతో ఏర్పడిన ఈ రాష్ట్రాన్ని కేసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుంటున్నామని వివరించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా యాదిరెడ్డి తల్లిని తాను స్వయంగా పరామర్శించానని, ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నామని తన దృష్టికి తీసుకురాగా, తాను జిల్లా కలెక్టర్తో మాట్లాడి వెంటనే డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేయించారు.

ఇంటి స్థలంతో పాటు బండ్లగూడ 500 గజాల స్థలం కూడా ఇచ్చామని, త్వరలో పింఛన్ కూడా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాల యాదయ్య తో టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరవ రోజు ప్రగతి రిసార్ట్స్ త్వరలో యాగం నిర్వహించిన ప్రగతి గ్రూప్ చైర్మన్ జిబి కే రావు



శంకర్పల్లి : శంకర్పల్లి మండలం ప్రొద్దటూరు గ్రామ శివారులో ప్రగతి రిసార్ట్స్ లో ఆరవ రోజు అప్తోర్యామ ఉత్కృష్ట సోమయాగోత్సవాలు జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు శనివారం ఉదయం 9గం॥ఎలకు ప్రాతః ప్రవర్గ్యం, సుబ్రమణ్య ఆహ్వానం, చతుర్ధ చిత్య పధానం, యూపసంస్కారం, సాయం ప్రవర్గ్యం, సుబ్రమణ్య ఆహ్వానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రగతి సుధామ ఆధ్వర్యంలో ప్రకృతి మాతా ఫౌండేషన్ ప్రాంగణంలో 13వ తేదీ వరకు ఈ యాగం కొనసాగనుంది.93 సంవత్సరాల తర్వాత నిర్వహిస్తున్న ఈ సోమయాగానికి అందరు విచ్చేసి విఘ్నేశ్వరుడి కృపకి పాత్రులు కాగలరు శ్రీయామవరం దీక్షిత అనంతకృష్ణ వాజపేయ యాజి ఆధ్వర్యంలో ఈ అప్తోర్యామ ఉత్కృష్ట సోమయాగోత్సవాలు నిర్వహిస్తున్నారు.

## నేడు గౌడ విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

### జై గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూడి రామారావు గౌడ్ రాక



కామారెడ్డి జిల్లా:జూలై 08 (వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ కె డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేయనున్నట్లు జై గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు బొంబోతుల లింగాగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రంగుల మురళి గౌడ్ లు అన్నారు. ఇట్టి కార్యక్రమానికి జై గౌడ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూడి రామారావు గౌడ్, ఉద్యమ సంఘాల నేత చక్రవర్తి గౌడ్, జై గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు అనురాధ గౌడ్ లు రానున్నట్లు వారు పేర్కొన్నారు. అలాగే కామారెడ్డి పట్టణానికి చెందిన గౌడ విలేకరులకు కూడా సన్మానం చేయనున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమానికి గౌడ సోదరులందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జై గౌడ సంఘం జిల్లా ముఖ్య నాయకులు బండారి సాయిరాం గౌడ్, రవికుమార్ గౌడ్ ,కరోల్ల శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్(ఓ పి ఎస్) సాధనా సంకల్ప రథయాత్రకు సంపూర్ణ మద్దతు



చేవెళ్ల...జూలై 8 (వాయిస్ టుడే),తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయ్ యూనిన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి.తాహేర్ అలి ఆధ్వర్యంలో శంకర్ పల్లి ఆదర్శ పాఠశాలలో గోడ పత్రికను ఆవిష్కరించారు. తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టి యు టి ఎఫ్), రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రఘునందన్ రెడ్డి పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ నెల 16 నుండి పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రారంభమై 31న యాదాద్రిలో ముగుస్తుంది. మన రంగారెడ్డి జిల్లాలోకి షాదనగర్, రాజేంద్ర నగర్ లోకి ఈ నెల 30 యాత్ర ప్రవేశస్తుంది. ప్రతి CPS ఉద్యోగ, ఉపాధ్యాయులు ఈ రథయాత్ర లో పాల్గొని విజయవంతం చెయ్యాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి తాహేర్ అలి మరియు శంకర్ పల్లి మండల శాఖ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ , టి యూ టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రఘునందన్ రెడ్డి , మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర రావు , టి యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి, మునీర్ పాషా , టి ఎస్ సి పి ఎస్ ఈ యు జిల్లా అధ్యక్షులు ఎండి.తాహే ర్ అలీ ,టి యు టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కె.నారాయణ , టి యు టి ఎఫ్ శంకర్ పల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ. సుదర్శన్, వి. శ్రీనివాస్ చారి , టి ఎస్ సి పి ఎస్ ఈ యు మండల ప్రధాన కార్యదర్శి ఏ. సంజీవ్ కుమార్ గారు, టి ప స్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె. శ్రీను , ఎస్. జంగయ్య గారు, ఎస్ టి యు ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాస్ రెడ్డి గారు, టి ఎస్ యు టి ఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉదయశ్రీ , కె.కృష్ణ , టి యు టి ఎఫ్ ఆర్థిక కార్యదర్శి ఎం. వెంకటేశ్వర రావు ,టి యు టి ఎఫ్ కార్యదర్శులు బి. మోహన్ రెడ్డి ,ఎం. రాముశర్మ , ఎస్.జగదీశ్వర్ గారు,పి శ్రీనివాస్ , ఉపాధ్యాయులు శ్రీనివాస్ , బలరాం పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును తక్షణమే విడుదల చేయాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్

### వరంగల్ జాతీయ రహదారిపై సిపిఐ కార్యకర్తల బైఠాయింపు




మేడిపల్లి, జులై 8 (వాయిస్ టుడే ) :మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు %చీ%. బాలమల్లేష్, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.జి సాయిల్ గౌడ్ పాల్గొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ ప్రజలకు అనేక విభజన హామీలు ఇచ్చిన వాటిని అమలుపరచడంలో విఫలమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.బాలమల్లేష్ విమర్శించారు. విభజన హామీలు అమలు పరచమని అనుమకొండలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి ఉండటం ప్రజాస్వామ్యమని అన్నారు. కూనంనేని సాంబశివరావు అక్రమ అరెస్టులను నిరసిస్తూ నేడు ఉప్పల్ బస్ డిపో ముందు వరంగల్ జాతీయ రహదారిపై సిపిఐ కార్యకర్తలు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు %చీ%. బాలమల్లేష్ ప్రసంగిస్తూ బయ్యారం స్టీల్ ప్లాంట్ కాజీపేట రైల్వే ఫ్యాక్టరీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని ములుగులో గిరిజన యూనివర్సిటీని నెలకొల్పుతామని తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణకు హామీ ఇచ్చి 9 సంవత్సరాల పైన కాలయాపన జరుగుతున్నప్పటికీ ఆ హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. విభజన హామీలు అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో పర్యటన చేయడం అప్రజాస్వామికమని అన్నారు. విభజన హామీలను అమలు పరచాలని తెలంగాణ ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేస్తున్నదని బాలమల్లేష్ అన్నారు. జిల్లా కార్యదర్శి డి జి సాయిల్ గౌడ్ మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తదితర నాయకుల అక్రమ అరెస్ట్ లను ఖండిస్తూ బేషరతుగా విడుదల చేయాలి. భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర విభజన జరిగిన సమయంలో తెలంగాణకు ఇచ్చిన విభజన హామీ చట్టాలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా హనుమకొండలో ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు, హనుమకొండ సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతితో పాటు వేలాది మందిని కార్యకర్తలును అక్రమంగా అరెస్టు చేయడానికి సిపిఐ జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. బేషరతుగా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు జె లక్ష్మి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట. లక్ష్మణ్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే. ప్రమీల, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు వి. బి బాలరాజ్, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సిహెచ్ మాధవి, బి కే ఎం యు మండల కార్యదర్శి %ఉ% అధ్యక్షులు కె. మహాలక్ష్మి, భూతం ఐలయ్య, మండల శాఖ కార్యదర్శులు సాంబశివరావు, మాచర్ల కనకయ్య, బాపరాజు సిపిఐ పార్టీ నాయకులు కె. గణేష్ ఇస్తారు, లక్ష్మమ్మ, మేకల లక్ష్మి, బొందయ్య, లక్ష్మమ్మ, హరీష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిర్జాదిగూడ 5 వ డివిజన్ లో గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన

**ముఖ్య అతిధిగా విచ్చేసిన మంత్రి చామకురా మల్లరెడ్డి**



పిర్జాదిగూడ, జులై 8 (వాయిస్ టుడే ): పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ లోనీ బిపిఎం గ్రీన్లాండ్ కాలనీ మరియు భూలక్ష్మి కాలనీ లో సుమారు 50 లక్షల వ్యయంతో (UGD) అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ చామకూర మల్లారెడ్డి మరియు మేయర్ జక్కా వెంకటరెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ , బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దర్గా దయాకర్ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష , కార్యదర్శులు, పుర ప్రముఖులు కాలనీ అధ్యక్ష కార్యదర్శులు, మహిళలు, మరియు బిఎస్ కేజీ యువసేన తదితరులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు అని పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5 వ డివిజన్ కార్పొరేటర్ బోడిగే స్వాతి కృష్ణా గౌడ్ తెలియజేశారు.



## కొండాపూర్ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అరేకేపూడి గాంధీ , కార్పొరేటర్ హమీద్ పటేల్

**శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే గాంధీ**

కొండాపూర్ డివిజన్ పరిధిలోనీ ప్రేమ్ నగర్ Aబ్లాక్ కాలనీ వీధి నెంబర్ 2 వద్ద రూ. 90.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతోనూ, రాఘవేంద్ర కాలనీ C బ్లాక్ కాలనీలో రూ.30.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతోనూ, రాజరాజేశ్వరి కాలనీలో రూ. 40.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతోనూ, గోల్డెన్ తులిప్, O.U కాలనీ, J. V హిల్స్ కాలనీలో శ్రీత స్ప్లెండర్ అపార్ట్మెంట్ వద్ద రూ. 104.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతోనూ, మాదాపూర్ విలేజ్ మరియు అమర్ సొసైటీ కాలనీలో రూ. 48.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతోనూ నూతనంగా చేపట్టిన అంతర్గత రోడ్ల పనులకు, గచ్చిబౌలి వీధి %చీశీ% 2 నుండి బొటానికల్ గార్డెన్ జంక్షన్ వరకు నూతనంగా చేపట్టబోయే ఫుట్ ఫాత్ నిర్మాణం మరియు ఆదిత్య హైట్స్ నుండి %ూజీ =% నగర్ వరకు, రూ.229.00 లక్షల రూపాయలఅంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఫుట్ ఫాత్ నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ , కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ , స్థానిక నాయకులతో కలసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాంధీ తో బాటుగా కార్పొరేటర్ హమీద్ పటేల్ , మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, కొండాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ పెరుక రమేష్ పటేల్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు రక్తపు జంగం గౌడ్, రూపరెడ్డి, శ్రీనివాస్ చౌదరి, కే నిర్మల, మీనా భి, నరసింహ సాగర్, మల్లెల శ్రీనివాస్ యాదవ్, రాజు యాదవ్, శ్రవణ్ యాదవ్, బద్దం శాస్త్రి యాదవ్, సిల్వర్ కుమ్మరి శ్రీనివాస్, ఇంద్రాసేన ముదిరాజ్, సిల్వర్ విష్ణు, రాము ముదిరాజ్, మల్లెల ఐలేష్ యాదవ్, మహేష్ యాదవ్, విక్రమ్, బాలిరెడ్డి, జూపల్లి శ్రీనివాస్, ఎస్వీఎన్ రాజు, మంగళరావు తిరుపతి పటేల్, రజనీకాంత్, దా రమేష్, మంగమ్మ, తిరుపతి యాదవ్,రాజరాజేశ్వరి కాలనీ వైస్ ప్రెసిడెంట్ మధు ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, అజయ్ సింగ్, శీను ముదిరాజ్, విశ్వేశ్వరరావు, సత్యనారాయణ రెడ్డి,అనిల్, సత్య ప్రసాద్, విజయ్, శివ ముదిరాజ్, సంతోష్, నరేష్ ముదిరాజ్, కచ్చావా దీపక్, సయ్యద్ ఉస్మాన్, హిమమ్, అజయ్, సంతోష్, వివి రావు, హనుమంతు రావు, భగవాన్ దాస్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిట్కుల మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎఫ్డిసి చైర్మన్ ప్రతాపరెడ్డి , మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ , రియల్ శ్రీమంతుడు సుభాష్ రెడ్డి. జర్నలిస్టులు**




మెదక్ మనోహరాబాద్ (వాయిస్ టుడే న్యూస్) :- మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలోని శుభం గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల పోరం అధ్యక్షులు సేవాదల అధ్యక్షులు మనోహరాబాద్ గ్రామ సర్పంచ్ చిటుకుల మైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో కళ్ళకల్ బంగారం దేవాలయంలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించి భారీ ర్యాలీగా మనోహరాబాద్ మండల కేంద్రం వరకు తీయడం జరిగింది. ఆయన వీరాభిమానులు దారి పొడవున బాణాసంచ పేల్చుతూ పూలతో నీరాజనం పలికారు. మరియు ఆయనకు ఇష్టదైవం ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.

అనంతరం శుభం గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన జన్మదిన సంబరాల సందర్భంగా మహిపాల్ రెడ్డి అభిమానులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు భారీ ఎత్తున పాల్గొని గజమాలలతో పుష్ప గుచ్చాలతో శాలువాలతో సన్మానించారు. వివిధ రంగాలలో పనిచేయుచున్న మహిళలు మహిపాల్ అన్నకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎంపీపీలపోరం అధ్యక్షులు కల్లూరు హరికృష్ణ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి , జడ్పీటిసి మహేష్ గుప్తా, రియల్ శ్రీమంతుడు సుభాష్ రెడ్డి ,బండారి గంగాధర్, కౌన్సిలర్ మామిళ్ల కృష్ణ, రవీందర్ రెడ్డి,దామోదర్ రెడ్డి, సతీష్ చారి,రాజు, దర్మేందర్, రమేశ్,చంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రత్నపుర మహేష్ యాదవ్, గడ్డం ప్రశాంత్ కుమార్,రాహుల్ రెడ్డి, చక్రవర్తి, ప్రభాకర్ రెడ్డి, సాయి, ప్రభాకర్, దేవతా అశోక్, శ్రీనివాస్,బాబి నాయుడు, రవీందర్,మహేష్ యాదవ్, తిమ్మాపురం నరసింహులు , మన్నె శ్రీనివాస్, వెంకటేష్,మామిండ్ల శ్రీనివాస్, అనీల్,మైనార్టీ నాయకులు షేక్ బురాన్, ఉమర్ ,హాజర్, సమీర్, ఎండి హులుమ్, హుస్సేన్, అహ్మద్, మనోహరబాద్, శివ్వంపేట సోషల్ మీడియా వెబ్ అధ్యక్షులు పైనమ్ సందీప్, జావేద్ పాషా, గణేశ్ మాస్టర్, శంకర్, బద్దం మహేష్ పటేల్, సర్పంచులు, ఎంపీటీసీలు , జర్నలిస్టులు భారీ మొత్తంలో యువకులు ప్రాజప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 10న జెఎన్‌జె స్థలాలపై రౌండ్ టేబుల్ సమావేశం

**హాజరుకానున్న మీడియా సంపాదకులు**

సోమాజిగూడ ప్రెస్ క్లబ్, హైదరాబాద్: జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టుల మ్యూచువల్లి ఎయిడెడ్ కో - ఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ (JNJ MAC HS) ఇళ్ళ స్థలాలకు సంబంధించి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ జెఎన్‌జె మ్యాక్ సభ్యులు చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా వివిధ మీడియా సంస్థల సంపాదకులు, ప్రముఖులతో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నది. 10వ తేదీన సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్‌లో ఉదయం 11 గంటలనుండి ఈ రౌండ్ టేబులసమావేశంలో "జే ఎన్ జే మాక్స్ సొసైటీ స్థలాలు - సుప్రీంకోర్టు తీర్పు అమలు"పై ఆయా మీడియా సంస్థలకు చెందిన ప్రముఖులతో చర్చా కార్యక్రమం కొనసాగుతోంది. గత 16 ఏళ్ళుగా ఈ భూములుకోసం ఎదురు చూస్తూ సొసైటీ లోని 1100 మంది సభ్యులలో ఇప్పటికే 63 మంది చనిపోయారని, సుప్రీం తీర్పువచ్చి 10 నెలలు దాటినా జర్నలిస్టులు కొనుకున్న భూమిని ప్రభుత్వం వెంటనే సొసైటీకి స్వాధీన పర్చకపోవడం పట్ల జెఎన్‌జె మ్యాక్ సభ్యులు ఆవేదన చెందుతున్నారు.



## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఐఏఎస్ రోనాల్డ్ రోస్‌ను కలిసిన వికలాంగుల సంఘం నాయకులు

మేడిపల్లి, జులై 8 (వాయిస్ టుడే ): జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీ రోనాల్డ్ రోస్ IAS గారిని వివిధ సంఘాల బృందంతో కలిసి వికలాంగుల సమశ్యలను వివరించడం జరిగింది. వికలాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం, స్థానిక సంస్థలు, స్థానిక ప్రభుత్వాలు అంటే జి ఎచ్ ఎమ్ సి లాంటి మున్సిపల్ సంస్థలు బాధ్యతగా వికలాంగుల కోసం స్వతంత్రంగా కార్యక్రమాల కోసం 5% బడ్జెట్ కేటాయించాలని, వికాసం విభాగాన్ని బలోపేతం చేయాలని. జి ఎచ్ ఎమ్ సి లో దాదాపు 150 పైన వికలాంగుల రిజర్వుడు పోస్టులను భర్తీ చేయాలని. జి ఎచ్ ఎమ్ సి లొ పనిచేసే వికలాంగ ఉద్యోగులకు ప్రత్యేక సౌకర్యాలు, అనుకూల వాతావరణం కల్పించాలని. డబుల్ బెడ్ రూమ్ కేటాయింపులో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 5% కేటాయించాలని. జి ఎచ్ ఎమ్ సి పరిధిలో అన్ని ప్రభుత్వ భవనాలు, ప్రజా ఉపయోగ పార్కులు, సులబ్ కాంప్లెక్స్ అన్ని అనుకూలంగా ఉండాలని. వికలాంగుల కోసం పని చేస్తున్న అనుభవ సంఘాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని. వివరించడం జరిగింది. రోనాల్డ్ రోస్ గారిని కలిసిన వారిలో వికలాంగుల నెట్ వర్క్ NPDO నల్గొండ శ్రీనివాస్, TVHSS రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ,డిజబుల్ జి ఎచ్ ఎమ్ సి ఉద్యోగుల సంఘం నాయకులు,బండ జగన్,బక్క సుధాకర్, ఇండియా డిజబుల్ క్రికెట్ క్యాప్టన్, దిరావత్ మహేష్, TVHSS మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మెరుగు శివక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారి నుండి ఎటువంటి స్పందన లేదు

**జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి**




జగిత్యాల జిల్లా బ్యూరో(వాయిస్ టుడే): జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం మగ్గిడి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్ ని శనివారం రోజున జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్(మాజి జెడ్పీ చైర్మన్) సందర్శించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తో మాట్లాడి హాస్టల్ లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూఒక మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనీ సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,హాస్టల్లో సరైన భోజన వసతి లేదని, నీళ్లు కూడా ట్యాంకర్ల ద్వారా సప్లై చేస్తున్నారని,బోధన సిబ్బంది కూడా లేక చదువుకోవడానికి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, హాస్టల్లో విద్యుత్ సరఫరా కూడా సరిగాలేదని కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియట్లేదని విద్యార్థులు స్వయంగా చెప్తున్నారని, హాస్టల్ కి ఉన్న ప్రహరీ గోడ కూలిపోతే ఇప్పటివరకు దాని గురించి పట్టించుకున్న వారే లేరని, ప్రిన్సిపాల్ పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారి నుండి ఎటువంటి స్పందన లేదని,మంత్రి కొప్పుల ఈశ్వర్,జిల్లా కలెక్టర్ , అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కారం చెయ్యాలని, ఒక వారంలోపు ఈ సమస్యలను పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగన భట్ల దినేష్,బ్లాక్ కాంగ్రెస్ 1 అధ్యక్షులు కుంట సుధాకర్,ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్,దూడ లక్ష్మణ్ పాల్గొన్నారు.




## సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైన బీఆర్ఎస్ ప్రభుత్వం

**బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్**

కామారెడ్డి పట్టణం (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ విమర్శించారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బిఎల్ టియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కామారెడ్డి బిఎల్ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి సిరిగాద సిద్దిరాములు దండి వెంకట్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డబుల్ బెడ్ రూం, దళిత బంధు, బిసి కులాలకు లక్ష రూపాయలు, గల్ఫ్ కార్మికులకు కార్పొరేషన్, బీడీ కార్మికుల జీవన భృతి, పెండింగ్ వృద్ధాప్య, వితంతు పెన్షన్ , రేషన్ కార్డులు మంజూరు విషయంలో తీవ్రమైన జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వ అర్థంపర్థం లేని ఆర్థిక విధానాలే కారణమని ఆరోపించారు. పై అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చెబుతామని హెచ్చరించారు. బహుజన లెఫ్ట్ మహిళా సంఘం( బి ఎల్ ఎం ఎస్) రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, జిల్లా నాయకులు వడ్ల సాయికృష్ణ, స్వామి,గంగమణి, నాంపల్లి లు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలోని నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులకు సన్మానం



కామారెడ్డి జిల్లా:జులై 08(వాయిస్ టుడే ప్రతినిధి) : కామారెడ్డి పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కామారెడ్డి జిల్లాలోని నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుల సన్మానం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మండల అధ్యక్షులకు సన్మానం చేసి వారికి దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్.....

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతు కొత్తగా నియామకమైన జిల్లాలోని మండల అధ్యక్షులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు రాష్ట్రంలో ఈరోజు మనమే మొదటి సారిగా మండల అధ్యక్షులు సమావేశం ఏర్పాటు చేసుకున్నాం.

కొత్తగా నియామకమైన మండల అధ్యక్షులు దృఢ సంకల్పంతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాలుగు నియోజకవర్గాల్లో గెలిచే విధంగా అహర్నిశలు కృషి చేయాలి అన్నారు. మండల అధ్యక్షులు అందరూ గ్రామ గ్రామాన తిరిగి కమిటీలు వేసుకొని కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించి సుపరిపాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలుపాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరే వారిని మరియు పాతవారిని గ్రూపులు లేకుండా అందరిని కలుపుకొని ముందుకు సాగాలని దిశా నిర్దేశం చేశారు. టిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వంలో రాష్ట్రం దేశం ఎంతవరకు వెనకబడిందో ప్రజలకు వివరించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాగానే ఆడబిడ్డలకు 500కే వంట గ్యాస్ సిలిండర్ రైతులకు ఎకరాకు 15000 రూపాయలు రైతులకు 12,000 పెట్టుబడి సాయం సంవత్సరానికి, నిరుద్యోగులకు వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు బీడీ వర్కర్లకు ఒంటరి మహిళలకు కల్లుగీత కార్మికులకు చేనేత కార్మికులకు ఏ బాధితులకు ఫైలేరియా డయాసిస్ పేషెంట్లకు నెలకు 4000 రూపాయలు పెన్షన్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల సాయం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఐదు లక్షల ఉచిత చికిత్స, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పథకాలను ప్రజలకు అందిస్తామని విటి గురించి గ్రామ గ్రామాన తిరిగి ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, సౌదాగర్ గంగారాం, సుభాష్ రెడ్డి , కాసుల బాలరాజ్, ఇంద్రకరణ్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, నా రెడ్డి మోహన్ రెడ్డి భీమ్ రెడ్డి పాక జ్ఞానేశ్వరి, గూడెం శ్రీనివాస్ గోనె శ్రీనివాస్, పుట్నాల శ్రీనివాస్, పండ్ల రాజు, ఐరేని సందీప్, గుడుగుల శ్రీనివాస్, నౌసిలాల్, కాలేక్ ,సిరాజుద్దీన్, బల్యాల సుదర్శన్, పంపరి లక్ష్మణ్, ప్రతిభ రమేష్, నరేష్ రెడ్డి, నిఖిల్, వలిశెట్టి భాస్కర్, సూర్య, వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్సార్ 74 వ జయంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా:జులై 08(వాయిస్ టుడే ప్రతినిధి) వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి 74వ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం కామారెడ్డి ప్రజలకు ఎంతైనా ఉంది కామారెడ్డి ప్రజలకు శాశ్వత మంచినీటి సమస్యను మరియు విద్యుత్ సమస్యను తీర్చిన మహా నాయకుడు రాజశేఖర్ రెడ్డి వైఎస్సార్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, ప్రజల పట్ల దయగల నాయకుడు ఆయన తన చివరి శ్వాస వరకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుండి నడిపించాడు. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దార్శనికత కలిగిన నాయకుడిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి. సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకుని ఆ కష్టాలనే సంక్షేమ పథకాలుగా రూపుదిద్ది ఎంతోమంది అభిమానాన్ని సంపాదించుకున్నారు. ప్రజలకు గుండె చప్పుడు అయ్యారు. పథకాల విషయానికి వస్తే ఆరోగ్య శ్రీ నుంచి 108 వరకు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ నుంచి రుణమాఫీ వరకు ఇలా చెప్పుకుంటే పోతే చాలా పథకాలే ఉన్నాయి. ఆ మహానాయకుడు భౌతికంగా మన మధ్య లేకపోయినా. ఆయన పథకాలు ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శమయ్యాయి.. ప్రశంసలు అందుకున్నాయి.. అందుకుంటూనే ఉన్నాయి. ఆ మహానేత వైఎస్ కు ఇవే మా ఘన నివాళులు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, కాసుల బాలరాజ్, ఇంద్రకరణ్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, నా రెడ్డి మోహన్ రెడ్డి భీమ్ రెడ్డి పాక జ్ఞానేశ్వరి, గూడెం శ్రీనివాస్ గోనె శ్రీనివాస్, పుట్నాల శ్రీనివాస్, పండ్ల రాజు, ఐరేని సందీప్, గుడుగుల శ్రీనివాస్, నౌసిలాల్, సిరాజుద్దీన్, బల్యాల సుదర్శన్, పంపరి లక్ష్మణ్, ప్రతిభ రమేష్, నరేష్ రెడ్డి, వలిశెట్టి భాస్కర్, సూర్య తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద బిడ్డ గుండె ఆపరేషన్ కోసం 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని అందజేత

### ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

భువనగిరి, జూలై 8 (వాయిస్ టుడే ప్రతినిధి):– నిరుపేద బిడ్డ గుండె ఆపరేషన్ కోసం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలం రఘు నాథపురం గ్రామానికి చెందిన చింతకింది సింధు గుండె ఆపరేషన్ కోసం ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సకాలంలో స్పందించి ఆపరేషన్ చేయించడం జరిగింది. అందుకోసం 2 లక్షల 50,000 వేల రూపాయల ఎల్ఓసిని వారి నివాసానికి వెళ్లి అందించి వారి కుటుంబంలో ధైర్యాన్ని నింపారు. సింధు కి పునర్జన్మ ప్రసాదించిన ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి వారి కుటుంబ సభ్యులకు తాము జీవితాంతం రుణపడి ఉంటామని, కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా అదే గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు కటకం జనార్దన్ గారికి 2 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ ను వారి నివాసానికి వెళ్లి అందజేయడం జరిగింది.

## గ్రామపంచాయతీ కార్మికుల స్థానంలో పోటీ కార్మికులను పెట్టడాన్ని మానుకోవాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా సి ఐ టి యు ఉపాధ్యక్షులు మోర అజయ్ డిమాండ్



రాజన్న సిరిసిల్ల జిల్లా జూలై 08 (వాయిస్ టుడే ప్రతినిధి): గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని పలు డిమాండ్లతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె మూడవ రోజుకి చేరుకుంది.. గంభీరావుపేట మండల కేంద్రంలోని కార్మికుల సమ్మె శిబిరాన్ని సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు మోర అజయ్ సందర్శించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వం అధికారుల చేత గ్రామపంచాయతీ లలో పోటీ కార్మికులను పెట్టి కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేసే విధంగా ప్రయత్నిస్తూ కార్మికులను బెదిరింపులకు దిగినట్లు అలా చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల డిమాండ్లపై జేఏసీ నాయకులతో చర్చలు జరిపి, డిమాండ్లను పరిష్కరించి కార్మికుల సమ్మెను విరమింపజేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ప్రతిఘటన పోరాటాలకు కూడా గ్రామపంచాయతీ కార్మికులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గంభీరావుపేట అధ్యక్షుడు ఎండి షాదుల్ ప్రధాన కార్యదర్శి అక్కాల అంజయ్య . కోశాధికారి బర్గెల బిక్షపతి, కార్యవర్గ సభ్యులు భాస్కర్ , మల్లూరు ఎల్లవ్వ సకులవ్వ జాలిగం నరసింహులు ఎడారి బుచ్చయ్య ఎలుక పరుశరాములు మండలంలోని అన్ని గ్రామాల నుండి వచ్చిన గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.




## మాదక ద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా అరికట్టేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి

భువనగిరి,జూలై 8 (వాయిస్ టుడే ప్రతినిధి) :– జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా అరికట్టేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస రెడ్డి,జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి అన్నపూర్ణ, సైకియాట్రిస్ట్ డాక్టర్ బ్రాహ్మణిలతో జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు ఆబ్కారీ, వ్యవసాయ,పోలీస్, రెవిన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి,గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమరవాణా,వినియోగంపై క్షేత్ర స్థాయి నిఘా చేపట్టాలని, అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గతంలో కేసులు నమోదైన ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారిని గుర్తించి మానసిక వైద్యులతో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. సంక్షేమ హాస్టళ్ళ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి హాస్టళ్ళపై నిఘా పెంచాలని ఆదేశించారు.

డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేష్ చంద్ర మాట్లాడుతూ కళాశాలలల్లో సైకియాటిస్ట్,కళా బృందాలతో మాదక ద్రవ్యాల వలన కలిగే నష్టాలపై అవగాహనా కార్యక్రమాలు, స్కిల్ డవలప్మెంట్ ప్రోగ్రాములు సంబంధిత శాఖల సమన్వయంతో ప్రతినెలా నిర్వహించాలని తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పట్ల నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు.



## జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాల భాస్కర్ రావు బదిలీ

### తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన రిజిస్ట్రారుగా ప్రమోషన్

భువనగిరి, జూలై 8 (వాయిస్ టుడే ప్రతినిధి):– భువనగిరి కోర్టు ఆవరణలో భువనగిరి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బాల భాస్కర్ రావు బదిలీపై తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంనకు రిజిస్ట్రారుగా వెళుతున్నందున వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశములో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి,ఇంచార్జిగా వ్యవహరించే ప్రధాన జిల్లా న్యాయమూర్తి కె. మారుతి దేవి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె. మురళి మోహన్,ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. కవితలు,ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో న్యాయమూర్తులుగా విధులు నిర్వహించటం ఒక అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య మాట్లాడుతూ ప్రప్రథమ న్యాయమూర్తిగా జిల్లాకు ఎనలేని సేవలు అందించారని, బార్ మరియు బెంచ్ చక్కగా సంధానం చేసి న్యాయసేవా సంస్థ ద్వారా కూడా అనేక సేవలు అందించారని యాదాద్రి జిల్లాను తెలంగాణలో మొదటి స్థానంలో ఉంచారని, వారి ఆధ్వర్యంలో కొత్త కోర్టులు ఆరంభం జరిగాయని తెలిపారు. కార్యక్రమంలో ఎ. జి. పిలు బి. కేశవరెడ్డి, బాబురావు, పి. పి లు జి. శ్రీనివాస్ రెడ్డి, జి. స్వామి, జి. రవీందర్ రెడ్డిలు,సీనియర్ న్యాయవాదులు బాలకృష్ణ రెడ్డి, వి. దామోదర్ రెడ్డి, రహీం, నాయకొని రమేష్, లీగల్ ఎయిడ్ న్యాయవాదులు ఎస్. జైపాల్, జి. శంకర్ లు న్యాయమూర్తి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాహితీ కళా బృందం శంకర్,సభ్యులు చక్కని పాటలతో అలరించారు.

యాదాద్రి జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె. వెంకట్ రెడ్డి, కార్యదర్శి అనిల్, ఏఓ లు రంగరాజు, రాఘవరావు మరియు ఉద్యోగులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉద్యోగులు న్యాయమూర్తిని ఘనంగా సన్మానించారు.




## వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించిన పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ బర్రె జహంగీర్

భువనగిరి, జూలై 8 (వాయిస్ టుడే ప్రతినిధి) :– ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, అపర భగీరథుడు పేదల పెన్నిధి డా: వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించకుని శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని కిసాన్ నగర్ లో గల రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిసిసి ప్రధాన కార్యదర్శి, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ వైయస్సార్ అంటే పేదల పెన్నిధి,సంక్షేమానికి దిక్సూచి, అని అపర భగీరథునిగా, రైతు పక్షపాతిగా,డాక్టర్ గా,108 అంబులెన్స్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు,ఉపాధ్యాయునిగా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు లాంటి అనేక గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన గొప్ప శక్తి అని వైఎస్ఆర్ లేకపోవడం ఉమ్మడి రాష్ట్రాలకు తీరని లోటన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ వైయస్సార్ లేని కాంగ్రెస్ పార్టీనీ ఊహించలేకపోతున్నామని, రెండు సార్లు తన రెక్కల కష్టంతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన గొప్ప నేత అని, వైయస్సార్ ప్రజా ప్రస్థానం పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని, కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అత్యధిక ఎంపీ సీట్లు అందించి ఆంధ్రప్రదేశ్ ఘనత దేశానికి రుచి చూపించాడని, ఎమ్మెల్యేగా,ఎంపీగా,మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఓటమెరుగని నేతగా ప్రజలకు సేవ చేసిన మహానుభావుడని,ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలన్న సూత్రం పాటించిన సామాన్యుడని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఈరపాక నర్సింహ, పడిగేల రేణుక ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు గోద రాహుల్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ బబ్లూ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్, మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శులు పుట్ట గిరీష్ కుమార్ గౌడ్, ముచ్చాల మనోజ్ కుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కాకునూరి మహేందర్, జువ్వగాని శ్రీధర్ గౌడ్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు కొల్లూరి రాజు, పట్టణ నాయకులూ దేవరకొండ నరసింహచారి, గ్యాస్ చిన్నా,ఎండీ అమానతుల్లా, మండల నాయకులు నుంచు నాగయ్య, చుక్క స్వామి,సిరికొండ శివకుమార్, గుమిడేల్లి రమేశ్, పులిగిల్ల బాలయ్య,పుట్ట కృష్ణ, బబ్బూరి నర్సింహ, నాయకులు సాల్వేరు ఉపేందర్, దర్గాయి దేవేందర్,దాసరి మధు, బింగి నరేశ్, మోతే మనోహర్, కాల్య నాగరాజు, మహంకాళీ సురేశ్,ఎండీ బాబా, శివ,సాయి,నిఖిల్,సందీప్,ప్రశాంత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ విజయసంకల్ప సభకు తరలి వెళ్లిన బిజెపి నాయకులు

### భారత దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లారు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా జూలై 08 ,( వాయిస్ టుడే ప్రతినిధి): గంభీరావుపేట మండల కేంద్రం నుండి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు వరంగల్ విజయ సంకల్ప సభకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని పాలించి ప్రపంచ దేశాల ముందు తల ఎత్తుకునే లా చేశారని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు పోయారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో గంభీరావుపేట మండల అధ్యక్షుడు గంట అశోక్ , జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, గోపు బాలరాజు గడ్డమీద ప్రసాద్ రెడ్డి సీనియర్ నాయకులు కృషి గుంపుల రవి గౌడ్ బిజెపి ఓబీసీ జిల్లా కార్యదర్శి, మేకార్తి శ్రీనివాస్ , పత్తి స్వామి రాజు, రజక సెల్ జిల్లా కన్వీనర్ కొమ్మనపల్లి దేవయ్య సీనియర్ కార్యకర్త శనిగరం సర్వోత్తమ్ సోషల్ మీడియా అరవింద్ కార్యకర్తలు బాలయ్య దేవరాజు ప్రశాంత్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

### బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వమున్న ప్రతి కార్యకర్తలకు ప్రమాద భీమా

### నియోజకవర్గంలో ఐదుగురు చనిపోయిన ఒక్కో కార్యకర్తకు 2 లక్షలు పార్టీ ఇన్సూరెన్స్ మంజూరు

### బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్



జగిత్యాల జిల్లా బ్యూరో (జులై 08,23)వాయిస్ టుడే:భారతీయ రాష్ట్ర సమితి పార్టీ సభ్యత్వం కల్గివున్న ప్రతి కార్యకర్తకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించిందని పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచేందుకు ఈ ప్రమాద భీమా సదుపాయం కల్పిస్తున్నట్లు మంత్రి ఈశ్వర్ తెలిపారు. ఇలా ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తున్నామన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని చెప్పారు.

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని ఐదుగురు కార్యకర్తల ప్రమాదవశాత్తు చనిపోయారు ఒక్కొక్కరికి 2 లక్షల చొప్పున 10 లక్షలు మంజూరు అయ్యాయి అని చెప్పారు. పార్టీ అధ్యక్షులు, సీఎం కేసీఆర్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉండేందుకే ఈ భీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. పార్టీ సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు చనిపోయిన ప్రతి కుటుంబానికి పార్టీ పక్షాన ఇన్సూరెన్స్ చేసి రూపాయలు 2 లక్షల ప్రమాద బీమా ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.ధర్మపురి మండలం నాగారం గ్రామానికిలి చెందిన పసుల అనిల్ గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో చనిపోయారు అతని భార్య పసుల అంజలి కి రూపాయలు 2లక్షల చెక్కును మంత్రి అందించారు.తిమ్మాపూర్ గ్రామానికిలి చెందిన కుంటాల బీరయ్య గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయారు అక్క గట్టవ్వ కు రూపాయలు 2లక్షల చెక్కును అందజేశారు.బుగ్గారం మండలానికిలి చెందిన కస్తూరి రవి గత సంవత్సరం క్రితం ప్రమాదవశాత్తు చెరువు మునిగి చనిపోయారు వారి కుటుంబ సభ్యులకు రూపాయలు 2 లక్షల చెక్కును అందజేశారు. ధర్మారం మండలం ఖానంపల్లి గ్రామానికిలి చెందిన కొండ సతీష్ గత సంవత్సరం ప్రమాదవశాత్తు చెరువు మునిగి చనిపోయారు భార్య రాణి కి రూపాయలు 2 లక్షల చెక్కును అందజేశారు. మండలంలోని ఖిలావనపర్తి గ్రామానికి చెందిన గుజ్జేటి రవి రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు భార్య లక్ష్మి కు రూపాయలు 2 లక్షల చెక్కును అందజేశారు.

## ఘనంగా కడియం జన్మదిన వేడుకలు



రఘునాథపల్లి, జూలై 8, (వాయిస్ టుడే): మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మారజోడు రాంబాబు ఆధ్వర్యంలో కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అంతకు ముందు మండల కేంద్రంలోని బస్ స్టేషన్ నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీతో ఖిలాషాపూర్ క్రాస్ రోడ్డులోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్ కు వెళ్తున్న క్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఫంక్షన్ హాల్లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మల్కపురం లక్ష్మయ్య, మహ్మద్ బాషుమియా, సురేందర్ రెడ్డి, గవ్వాని నాగేశ్వర రావు, శివప్రసాద్, సదానందం, అయిలయ్య, గొరిగె రవి, యాదగిరి, హుస్సేన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు లారీ డి బస్సు డ్రైవర్ మృతి

### 15 మంది గాయాలు



అశ్వాపురం, జులై 8. (వాయిస్ టుడే న్యూస్ )భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మణుగూరు కొత్తగూడెం ప్రధాన రహదారి మంచిగంటి నగర్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి లారీ బస్సు ఎదురుదురుగా ఢీకొని రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ 2 డిపో కు చెందిన బస్సు వరంగల్ నుంచి గుంటూరు వెళ్తుండగా, కొత్తగూడెం నుంచి మణుగూరు వెళ్తున్న లారీ ఎదురెదురుగా ఢీకొని జనగామ జిల్లా కు చెందిన బస్ డ్రైవర్ భీమ్ లాల్ (50) మృతి చెందాడు. బస్సులోని 15 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడంతో క్షతగాత్రులను పోలీస్ వాహనంలో, 108 వాహనాలలో అశ్వాపురం, మణుగూరు, భద్రాచలం, ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించారు. అశ్వాపురం ఎస్సై సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## రాజన్న సేవలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్

వేములవాడ, జులై 8 (వాయిస్ టుడే): దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ వి.గోపాలకృష్ణారావు కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయ అర్చక స్వాములు స్వస్తితో ఘన స్వాగతం పలికారు, దర్శనానంతరం అద్దాల మండపంలో అర్చకులు ఆశీర్వదించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఆర్డిఓ పవన్ కుమార్, సిరిసిల్ల డిఎస్పి (వేములవాడ ఇన్చార్జి) విశ్వ ప్రసాద్,వేములవాడ జూనియర్ జడ్జి జ్యోతిర్మయి,పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. వారి వెంట ఆలయ ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్,ఆలయ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు,తిరుపతిరావు, ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్,పోసాని రాజు ఉన్నారు. మూడవ రోజుకు చేరుకున్న గ్రామపంచాయతీ సిబ్బంది నిరవధిక సమ్మె రఘునాథపల్లి, జూలై 8,(వాయిస్ టుడే) గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు జీవో 60 ప్రకారం కనీస వేతనం నెలకు రూ.26 వేలు చెల్లించాలని, అలాగే కారోబార్లు, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేస్తూ ఎంపిడివో కార్యాలయం ముందు జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం మూడవ రోజుకు చేరుకుంది. సమ్మెకు పలువురు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జీపీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఉమ్మగాని రాజేష్, కొయ్య బుచ్చయ్య, బుస్సారి సత్యనారయణ. బిక్షపతి, రాపోలు రాజ్ కుమార్. యూసఫ్, ప్రభాకర్, లక్ష్మి, భారతి, అరుణ, నర్సింహా, సం జీవ, పరమేష్, వెంకటలక్ష్మి, మల్లేషం. రవి, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# పేదల మనసులో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు వై.ఎస్.ఆర్: పొన్నం

### ఆరేళ్లు యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్‌ను నియమించలేని నిర్లక్ష్య ప్రభుత్వం



కరీంనగర్, జూలై 08(వాయిస్ టుడే): మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.ఆర్ 74వ జయంతి సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ గారు డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు హాజరై వై.ఎస్.ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్, డా.కవ్వంపల్లి సత్యనారాయణ, శివసేన రెడ్డిమాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి నిబద్ధత వారికి ఉన్న ముందుచూపుతో పేదల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినారు, ఈ జిల్లాలో శాతవాహన యూనివర్సిటీ, గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు, కాలేశ్వరం ప్రాజెక్టు, వరద కాలువ లాంటి అనేక కార్యక్రమాలు తీసుకుని ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడినారు, గొప్ప మానవతా వాదిగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తిగా నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే అది వై.ఎస్.ఆర్ అని చెప్పక తప్పదు, కరెంట్ బిల్లులు కట్టలేని రైతులను ఉచిత కరెంటుతో ఆదుకున్న నాయకుడు, ఉన్నత చదువులు చదివించుకోలేని పేద విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజు రియంబర్స్మెంట్ పథకంతో చేయూతనందించిన మహనీయుడు, ప్రమాదానికి గురైన నిస్సహాయులకు ఆరోగ్యశ్రీ పథకంతో అభయ హస్తం అందించిన ప్రజా నాయకుడైన రాజశేఖర్ రెడ్డి పేరు సూర్యచంద్రులు ఉన్నంతవరకు నిలిచి ఉంటుందని అని అన్నారు.వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తాం.

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా, 2008 సం.లో నాటి ముఖ్యమంత్రి వైయస్ఆర్ కరీంనగర్ జిల్లాకు శాతవాహన యూనివర్సిటీని మంజూరు చేసి తేది.11-04-2008 లో యూనివర్సిటీ స్థలంలో ఏర్పాటు చేసిన శంకుస్థాపన శిలాఫలకాన్ని మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డితో పాటు పలువురు నాయకులతో కలిసి సందర్శించి, శిలాఫలకానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో 2008 ఏప్రిల్ 11న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కరీంనగర్ జిల్లాలో 200 ఎకరాలలో ఏర్పాటు చేయనున్న శాతవాహన యూనివర్సిటీ నిర్మాణంలో భాగంగా శంకుస్థాపన చేయడం జరిగిందని, నాడు పెద్దలు జీవన్ రెడ్డి, ఎమ్మెస్సార్, స్థానిక ఎంపిటిసి మడుపు మోహన్, నేను మార్క్ ఫెడ్ చైర్మన్ గా ఉండి కాంగ్రెస్ పార్టీ పక్షాన శాతవాహన అభివృద్ధి కోసం అన్ని రకాలుగా నిధులు సమకూర్చిన మేము భవిష్యత్తులో ఇంజనీరింగ్ కళాశాల కూడా ఏర్పాటు చేయాలని ఆనాడు సెనెట్ అప్రూవల్ తీసుకోవడం జరిగింది.2014లో రాష్ట్రంలో కొలువు తీరిన బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు శిలాఫలకాలను గులాబీ రంగు పైలాన్లతో ఏర్పాటు చేసుకుంటూ ఈ యూనివర్సిటీ పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో ఈ శిలాఫలకాన్ని చూస్తే అర్థమవుతుంది. యూనివర్సిటీ నిర్మాణంలో ప్రాధాన్యత కలిగిన ఈ శిలాఫలకాన్ని ముఖద్వారం ముందు ఏర్పాటు చేయాలని వైస్ ఛాన్స్ లర్ ను కోరుతున్నాం అన్నారు. లేనిపక్షంలో పాలకవర్గంపై జిల్లా యంత్రాంగం పై కాంగ్రెస్ పార్టీ పక్షాన ఒత్తిడి చేయడం జరుగుతుంది. యూనివర్సిటీ తీసుకు వచ్చిన మేమే వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తాం అని హామీ ఇస్తున్నాం. నేను పార్లమెంట్ సభ్యునిగా తీసుకువచ్చిన ఫుడ్ అండ్ సైన్స్ కోర్సు నేడు 100% ఉద్యోగ అవకాశాలు కలిగిన కోర్సుగా ఉంది.ఎంతో అభివృద్ధి జరగవలసిన ఈయూనివర్సిటీకి ఆరు సంవత్సరాలు వైస్ ఛాన్స్ లర్ ను నియమించలేని నిర్లక్ష్య ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమాలలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సమద్ నవాబ్, ఏం డి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, మేనేని రోహిత్ రావు, పడాల రాహుల్, కుర్ర పోచయ్య, లింగంపల్లి బాబు, కొమ్మెర రవీందర్ రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఎల్ గౌడ్, వెన్న రాజ మల్లయ్య, మడుపుమోహన్, ఎస్ ఏ మోసిన్ సిరాజ్ హుస్సేన్, పులి కృష్ణ, అంతగిరి వినయ్ కుమార్, రామిడి రాజిరెడ్డి, నిహాల్ అహ్మద్, విక్టర్, విద్యాసాగర్, సతీష్ పాల్గొన్నారు.



## వ్యక్తి మృతికి కారణం అయిన వన్య ప్రాణుల వేటగానిపై పీడీ యాక్ట్

రాజన్న సిరిసిల్ల జులై 8 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వన్యప్రాణుల వేట గురించి కరెంటు వైర్లతో షాక్ పెట్టి వన్యప్రాణులను వేటాడుతూ రైతులకు ప్రాణహాని కలిగే విధంగా ప్రవర్తించి మర్రిమడ్ల అటవీ ప్రాంతంలో పంట పొలాలకు దగ్గరలో కరెంట్ వైర్లతో షాక్ పెట్టి ఒక వ్యక్తి మరణానికి కారకుడు అయినటువంటి చందుర్తి మండలం లోని బండపల్లి గ్రామానికి చెందిన పల్లపు దేవరాజు అను వ్యక్తిపై రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పిడి యాక్ట్ అమలు చేయడానికి ఉత్తర్వులు ఇవ్వగా,జిల్లా కలెక్టర్,ఎస్పీ ఆదేశాల మేరకు చందుర్తి సి.ఐ కిరణ్ కుమార్ ,కోనరావుపేట ఎస్.ఐ రమాకాంత్ లు పల్లపు దేవరాజు ను అదుపులోకి తీసుకొని అతనికి పీడీ యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులను అందజేసి ఈ రోజు నిందితుడిని చర్లపల్లి కేంద్ర కారాగారంనకు తరలించి చర్లపల్లి కారాగారంలో వేయడం జరిగింది. వన్య ప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అడవుల మనుగడ కొనసాగాలంటే జంతువులు ఉండాలని అలాంటి జంతువులు వేటగాళ్లకు బలయితే అడవుల మనగడ ప్రశ్నార్థకమవుతుందని సూచించారు.వన్య ప్రాణుల కోసం పంట పొలాల వద్ద రైతులకు, ప్రజలకు ప్రాణహాని కలిగించే విధంగా కరెంట్ వైర్లు ఏర్పాటు చేస్తే వారిపై చట్టపరపమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పీడి యాక్ట్ అమలు చేయుటకు కృషిచేసిన వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి, చందుర్తి సి.ఐ కిరణ్ కుమార్,కోనరావుపేట ఎస్.ఐ లను రమాకాంత్ లని జిల్లా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు.



## వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

### నివాళులు అర్పించిన ఆది శ్రీనివాస్

వేములవాడ, జులై 8 (వాయిస్ టుడే): వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో, వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనుకయ్య, సంఘ స్వామి, చిలుక రమేష్,సంద్రగిరి శ్రీనివాస్,తుమ్ మధు,రగుడు పర్శరాములు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా వైయస్ఆర్ జయంతి



రఘునాథపల్లి. జూలై 8.(వాయిస్ టుడే): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖర్ రెడ్డి జయంతిని మండలంలో కాంగ్రెస్ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కంచనపల్లి గ్రామంలో వైయస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు గాదె వ మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ, పేర్నె రవి, కడారి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



అశ్వాపురం, జులై 8.(వాయిస్ టుడే): భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో బట్టిల గుంపు సర్పంచ్ బట్ట సత్యనారాయణ వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైయస్సార్ చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఫకీరయ్య, బీసీ సెల్ అధ్యక్షులు బచ్చు వెంకటరమణ, మైనారిటీ సెల్ అధ్యక్షులు మోసిన్, మండల కాంగ్రెస్ నాయకులు నరసింహారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మచ్చా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి చెంచాల రాము , ఉపాధ్యక్షులు మానాది సైదులు, యూత్ అధ్యక్షులు బొల్లినేని సురేష్ యాదవ్, కమల, యాకయ్య, లింగన్న, తోట విష్ణు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం 9 జూలై 2023



## ముదిరాజ్ మహాసభ జిల్లా యువత విభాగం కార్యదర్శిగా గందె రమేష్ నియామకం

చిగురుమామిడి (వాయిస్ టుడే): తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభాగం కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గందే రమేష్ నియమించారు. ఈ మేరకు జిల్లా యువత అధ్యక్షుడు పండుగ బాలు ముదిరాజ్ నియామక పత్రాన్ని గందె రమేష్ కు అందజేశారు. ఈ సందర్భముగా ఉమ్మడి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గుర్రాల మల్లేశం మాట్లాడుతూ రాష్ట్రములో అత్యధిక జనాభా కలిగి వున్నా ముదిరాజులలో యువకులు రాజకీయ చైతన్యాన్ని నింపుకోవాలన్నారు. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపంరంగా అభివృద్ధి చెందాలంటే యువకులు సంఘ కార్యకలాపాలలో పాలుపంచుకోవాలని, రాజకీయ చైతన్యముతో భాగస్వామ్యులు కావాలన్నారు. నియామకమైన రమేష్ ను అభినందిస్తూ ముదిరాజు యువకులని ప్రోత్సహిస్తూ, కుల సంఘ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. ఈ నియామకానికి సహకరించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు గుర్రాల మల్లేశంకు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీ పండుగ బాలు మరియు జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య, మాజీ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మెన్ పోలు లక్ష్మణ్, రామడుగు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ మామిడి తిరుపతి, కరీంనగర్ నియోజక వర్గ ఇంచార్జ్ పండుగ నాగరాజు, మానకొండూర్ నియోజక వర్గ యువత ఇంచార్జ్ గూళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మరుపురాని మహానేత వైయస్సార్

### వైయస్సార్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షుడు కంది శ్రీనివాస్



చిగురుమామిడి (వాయిస్ టుడే): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా చేసిన దివంగత సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి మరుపురాని నేతగా ప్రజల్లో నిలిచిపోయారనివైయస్సార్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షుడు కంది శ్రీనివాస్ తెలిపారు.వైయస్సార్ 74వ జయంతి సందర్భంగా శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ,పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలిచారని వారి సేవలను గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వ్యవసాయం,విద్య,వైద్య రంగాలకు పెద్దపీట వేశారని శ్రీనివాస్ గుర్తు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించి 13సంవత్సరాలు గడుస్తున్నా ఆయన చేసిన సేవలు ప్రజల్లో ఇప్పటికీ గుర్తుండిపోయాయని, రాజశేఖర్ రెడ్డి లాంటి మహా మనిషి తెలుగు ప్రజలకు దూరం కావడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు జేరిపోతుల వెంకటస్వామి, మంద సందీప్, తదితరులు ఉన్నారు.




## గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలి: న్యూడెమోక్రసీ

అశ్వాపురం జులై 8 (వాయిస్ టుడే) అశ్వాపురం మండలంలో గత మూడు రోజులుగా వారి న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం కై సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరింప చేయాలని వారితో చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ మణుగూరు సబ్ డివిజన్ కమిటీ నాయకులు పావురాల లాలయ్య, నల్లమోతు నాగయ్య లు అన్నారు. అశ్వాపురంలోని దీక్ష శిబిరాన్ని సందర్శించి సమ్మె చేస్తున్న కార్మికులకు సంపూర్ణ మద్దతును తెలియజేయడం జరిగింది.అనంతరం వారు ప్రసంగిస్తూ పెరిగిన ధరలకు అనుగుణంగా 19000 ఇవ్వాలని, పిఎఫ్,ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత,భీమా సౌకర్యం కల్పించాలని, మరణించిన , రిటైర్డ్ అయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,రిటైర్మెంట్ అయిపోయినాక కార్మికుడికి 10 లక్షల గ్రాంట్ ఇవ్వాలని వారన్నారు.ప్రధానంగా కేసీఆర్ ప్రభుత్వం వచ్చినాక కాంట్రాక్టు వ్యవస్థని రద్దుచేస్తానని పర్మినెంట్ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి తెలంగాణలో నేడు ఉద్యోగాల నోటిఫికేషన్ లేకుండా చేసి చివరికి మల్టీపర్పస్ విధానం పేరుతో గ్రామపంచాయతీ కార్మికులను "తుమ్మితే ఊడిపోయే ముక్కుల చేశాడని" వారు అన్నారు.తక్షణమే గ్రామపంచాయతీ వర్కర్లను పర్మిట్ చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## పెరిక కుల సంఘం మండల అధ్యక్షుడిగా మహేందర్

### ముది మాణిక్యంలో మండల కార్యవర్గం ఎన్నిక



చిగురుమామిడి (వాయిస్ టుడే):కరీంనగర్ జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షులు గాండ్ల చంద్రశేఖర్ చిగురుమామిడి మండల పెరిక కుల సంఘం కార్య వర్గాన్ని ముదిమాణిక్యం గ్రామంలో శనివారం ప్రకటించారు. మండల అధ్యక్షులుగా చింతం మహేందర్, గౌరవాధ్యక్షులుగా పోతరాజు మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా చింతం మహేందర్, కోశాధికారిగా చింతం వెంకటేష్ ,ఉపాధ్యక్షులుగా పోతరాజు తిరుపతి,బోడకుంట మల్లేష్,కార్యనిర్వాహక కార్యదర్శిగా బోడకుంట మహిపాల్, ప్రచార కార్యదర్శిగా పోతరాజు మునిందర్, కార్యదర్శిగా చింతం మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా బొట్టు శ్రీనివాస్ ,బోడకుంట నరేష్,అచ్చ రాజు,చింతం సుధాకర్ లను ఎన్నుకున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా పెరిక సంఘం ప్రధాన కార్యదర్శి బసవ వెంకన్న ,కార్యనిర్వాహక కార్యదర్శి మార్త వేణుగోపాల్, కోశాధికారి ముద్దసాని సంపత్, ఉపాధ్యక్షులు అచ్చ రవీందర్,పెట్టం సంపత్,యూత్ నాయకులు అచ్చ సురేష్ ఇతర కార్యవర్గ సభ్యులు,కుల సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

### -డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు యాంసాని ఉమారాణి



కరీంనగర్ జూలై 08(వాయిస్ టుడే )ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని డీటీఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు యాంసాని ఉమారాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మానకొండూర్, తిమ్మాపూర్ జోనల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పీఆర్సీ కమిటీ వేసి ఐఆర్ ప్రకటించాలని, ఉద్యోగుల హెల్త్ కార్డుపై అన్ని వ్యాధులకు ఔట్ పేషెంట్ ట్రీట్మెంట్ సౌకర్యం కల్పించాలన్నారు. మెడికల్ రీయింబర్స్మెంట్ రేట్లు 2005 సంవత్సరం నుంచి మార్చలేదని, మూడు పీఆర్సీల నుంచి అవే పాత రేట్లు అమలు చేస్తున్నారని కోవిడ్ అనంతరం మందులు, చికిత్సల రేట్లు విపరీతంగా పెరిగిపోయిన దృష్ట్యా రీయింబర్స్మెంట్ పథకం రేట్లు పెంచాలని కోరారు. అలాగే కరీంనగర్ జిల్లాలో ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని, పార్ట్ టైం ఇన్ స్ట్రక్టర్లను జూన్ 12 నుంచి విధుల్లో చేర్చుకోమని డైరెక్టర్ ఉత్తర్వులున్నప్పటికి ఇప్పటికీ విధుల్లోకి తీసుకోలేదని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, పాఠశాలల బలోపేతానికి చర్యలు చేపట్టాలని డీఈఓను కోరారు. తిమ్మాపూర్ మండలంలో సస్పెండ్ చేసిన ఉపాధ్యాయుడి సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ రాష్ట్ర కార్యదర్శి కోహెడ చంద్రమౌళి మాట్లాడుతూ.. పాఠశాలల్లో స్కావెంజర్లను వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ కన్వీనర్, జిల్లా కార్యదర్శి సీహెచ్. రామ్మోహన్, రాష్ట్ర కౌన్సిలర్ తిరుపతి గౌడ్, మానకొండూర్, తిమ్మాపూర్ మండల బాధ్యులు అమరేందర్ రెడ్డి, శంకర్, రఘునందనా చారి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా శివాజీ గౌడ్



నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) జులై 08: తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పొన్నం శివాజీ గౌడ్ నియమితులు అయినారు. అంచలంచెలుగా ఎదిగి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతను చేపట్టిన శివాజీ గౌడ్ కు బీసీ సంక్షేమ సంఘం నాయకులు, బీసీ విద్యార్థి సంఘం నాయకులు, తోటి మిత్రులు అభినందనలు తెలిపినారు. ఈ సందర్భంగా శివాజీ గౌడ్ మాట్లాడుతూ బీసీ విద్యార్థుల సమస్యలు తీర్చడానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## పేదల గుండెలో చిరస్థాయి నిలిచిన నేత వైయస్సార్




ముక్తల్ జులై 8 (వాయిస్ టుడే) పేదల సంక్షేమ కోసం ఇందిరమ్మ ఇల్లు రైతుల ఏకైకలమాఫీ 108.104 వాహనాలను ప్రవేశపెట్టి పేద ప్రజలు గుండెల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచారని డిసిసి జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి అన్నారు దీంతో నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం వైయస్సార్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## జనం చేత నీరాజనం అందుకున్న మహనీయమైన వ్యక్తి వై యస్



జగిత్యాల జిల్లా బ్యూరో(జులై08,23) వాయిస్ టుడే:మహానేత కీర్తిశేషులు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 74 వ జయంతి సందర్భంగా శనివారం రోజున మాజి మంత్రి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ (మాజి జెడ్పీ చైర్మన్) లక్ష్మీపూర్ గ్రామంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి నిరుపేదలకు సేవ చేసిన ఒక వైద్యుడిగానే కాకుండా కుల, మత,ప్రాంతాలకు అతీతంగా జనం చేత నీరాజనం అందుకున్న మహనీయమైన వ్యక్తి అని,ఉమ్మడి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడని,వైయస్సార్ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, లక్ష్మీపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## ఉమ్మడి పౌర స్మృతి జాగృతి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

కరీంనగర్, జూలై 08( వాయిస్ టుడే): ఉమ్మడి పౌరస్మృతి జాగృతి వారపత్రిక ప్రత్యేక సంచిక ఆవిష్కరణ కార్యక్రమం శనివారం రాత్రి కరీంనగర్ లోని ఫిలిం భవన్ లో జరిగింది .ఉమ్మడి పౌరస్మృతి కి సంబంధించిన అన్ని వివరాలు, దాని ప్రస్తుత ఆవశ్యకత లాంటి అన్ని అంశాలు ఈ సంచిక లో పొందు పరిచారు. ప్రత్యేక సంచిక ఆవిష్కరణ కార్యక్రమంలోమాననీయ ప్రాంత సంఘచాలక్ బూర్లదక్షిణామూర్తి , సహవిభాగ్ సంఘచాలక్ డా. చక్రవర్తుల రమణాచారి,జిల్లా సంఘచాలక్ నిరంజనాచారి , డా. రాజభాస్కర రెడ్డి ప్రజ్ఞాభారతి, కరీంనగర్ ఫిల్మ్ భవన్ అధ్యక్షులు పొన్నం రవిచంద్ర, రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి నర్సింగరావు, గాజుల రవీందర్ పాల్గొన్నారు



## బిజెపి, బీఆర్ఎస్ రెండు ఒక్కటే .. రానున్న ఎన్నికల్లో ప్రజలు తప్పక బుద్ధి చెబుతారు

కరీంనగర్, జూలై 08( వాయిస్ టుడే): రాష్ట్రాన్ని కేసీఆర్, దేశాన్ని నరేంద్రమోడీ నిండాముంచారు అని బహుజన సమాజ్ పార్టీ ప్రతింది జక్కని సంజయ్ కుమార్ అన్నారు. శంకర పట్నం గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .ఏ మొహం పెట్టుకొని మోడీ తెలంగాణకు వచ్చారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, తెలంగాణ ట్రైబల్ యునివర్సిటీ ఎం అయ్యింది?. రాష్ట్రంలో పార్టీని మోయడానికి ఎన్ని రోజులు పనికొచ్చిన బీసీ ఇప్పుడు పనికిరారా ? బీసీలకు అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ 70 స్థానాలు ఇవ్వనుంది, బీజేపీ. బిఆర్ఎస్ , కాంగ్రెస్ ఇన్ని స్థానాలు ఇస్తరో చెప్పాలి.1200 అమరుల త్యాగల ఫలితంగా తెలంగాణ వస్తే మా బతుకులు బాగు పడతాయి అనుకున్నాం కానీ భూస్వాముల బతుకులు తప్ప ఏ ఒక్కరికీ న్యాయం జరగలేదు. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ను ముఖ్యమంత్రిగా, కుమారి మాయావతినీ ప్రధానమంత్రిగా చేస్తాం అన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కొప్పుల ఈశ్వర్ గొప్పలు చెప్పుకుంటారు తప్ప పాఠశాలలో కనీస సౌకర్యాలు మాత్రం కల్పించడం లేదు: అడ్లూరి

జగిత్యాల జిల్లా బ్యూరో (జులై 08,23)వాయిస్ టుడే:జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ని శనివారం రోజున జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్(మాజి జెడ్పీ చైర్మన్) సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ తో మాట్లాడి స్కూల్ లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఎంతోమంది చదువుకొని ఉన్నతమైన స్థాయిల్లో ఉన్నారని, కానీ ప్రస్తుతం ఈ పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, సుమారు నాలుగు వందల మంది ఉన్న ఈ పాఠశాలలో గత 20 రోజులుగా నీళ్లు రావడం లేదని, టాయిలెట్స్ సరిగా లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారనిఒక మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని పాఠశాలలో కనీస నీటి సౌకర్యం లేక విద్యార్థులు నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని,ఈ సమస్య పైన పాఠశాల ప్రిన్సిపల్ పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఎటువంటి స్పందన లేదని, సమీపంలో నీటి ట్యాంకు ఉన్నప్పటికి అట్టి ట్యాంకు నుండి పాఠశాలకు నీరును అందించే అవకాశం ఉన్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని,మన ఊరు మన బడి అని ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కొప్పుల ఈశ్వర్ గొప్పలు చెప్పుకుంటారు తప్ప పాఠశాలలో కనీస సౌకర్యాలు మాత్రం కల్పించడం లేదని, పాఠశాల పక్కనే ఉన్న కాలనీకి సంబంధించిన మెయిన్ డ్రైనేజీ ఓపెన్ చేసి ఉండడంతో దాని దుర్వాసన తరగతి గదుల్లోకి వచ్చి విద్యార్థులు,



ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే మంత్రి గాని, జిల్లా కలెక్టర్ గాని, అధికారులు గాని స్పందించి ఏడు రోజుల్లోగా సమస్యను పరిష్కారం చెయ్యాలని,లేకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగన భట్ల దినేష్, బ్లాక్ కాంగ్రెస్ 1 అధ్యక్షులు కుంట సుధాకర్, గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి, ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహ రాజు ప్రసాద్, ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొగిలి, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్,మండల బి సీ సెల్ అధ్యక్షులు మల్లేష్,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫియోద్దిన్,టౌన్ యూత్ అద్యక్షుడు తిరుపతి,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయ్యోరి మహేష్,సీపతి సత్తెన్న, అడ్వకేట్ జాజల రమేష్, రవి,లక్ష్మణ్,సుమక్, స్తంభం కాడి గణేష్,రాజ్ కుమార్, నిరంజన్,ప్రశాంత్,నరేష్, భరత్,దేవవరం పాల్గొన్నారు.